

15వ పేజీలో...

## దుబాయ్ బ్యాంకు లోన్ మోసంలో చిక్కుకున్న గొల్లపల్లి వాసి

ట్రావెల్ బ్యాన్ తో ఆందోళన చెందుతున్న బాధితుడు

ప్రభుత్వం ఆదుకొని ఇంటికి రప్పించాలని కుటుంబ సభ్యుల వేడుకలు


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 21, జూలై 2025 16 పేజీలు





# ఖాకీలకు ఓ న్యాయం సమాన్యులకు మరో న్యాయమా?

2లో..

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** సామాన్య ప్రజల ఫిర్యాదు ఖాకీలకు సాధారణం కావచ్చు.కానీ ఒక సామాన్యుని మరణ వాంగ్మూలం కూడా పోలీసులకు సర్వ సాదారణమే అయిందనే చెప్పుకోవచ్చు. న్యాయమూర్తి ముందు ఇచ్చిన మరణ వాంగ్మూలం కూడా చెల్లని కాగితమే అయ్యింది.ప్రాణం లేని కలర్ పేపర్(కరెన్సీ)కి ఉన్న విలువ మనిషి చివరి మాటకు లేకుండా పోయిన దయనీయమైన పరిస్థితి కరీంనగర్ జిల్లాలో నెలకొంది.ఓ రెవెన్యూ ఉద్యోగి పోలీస్ ల వేధింపులు బరించలేక ఆత్మహత్య చేసుకుంటే, బాధిత కుటుంబ సభ్యులు న్యాయం కోసం రోడ్డెక్కితే కూడా చర్యలు తీసుకోలేని వ్యవస్థలు కండ్ల ముందు కనపడుతుంటే... ఇంకా సామాన్యుల న్యాయం కోసం ప్రశ్నించే గొంతు ఎక్కడ ఉంటుంది.కరీంనగర్ కమిషనరేట్ లో అడుగడుగున సామాన్యులకు జరుగుతున్న అన్యాయంపై వార్త ప్రత్యేక కథనం.....

**హత్య,అట్రాసిటీ కేసులో జాప్యమెందుకు**

**సామాన్యుని మరణానికి విలువ లేదా**

**ఉద్యోగి మృతిపై స్పందించని సంఘాలు**

కాకులకు ఆహారం పెడితే గమనించి తోటి కాకుల కోసం అరిచి పిలిచి వాటికి కూడా ఆహారం అందేలా చూస్తాయి... కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఖాకీలు కూడా అంతే... తప్పు చేసే అధికారులు,అధికారంలో ఉండి తప్పు చేస్తే వారిని కాపాడుతూ ఉంటారనడానికి చొప్పదండి ఘటనే ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది...

పోలీస్ అధికారి వేధింపులతో తన కొడుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఫిర్యాదు చేస్తే ఆ పోలీస్ అధికారి పేరు నిందితుల జాబితాలో చివరన ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది.మరణానికి కారణమైన వారి పేర్లతో పాటు, కుల వివక్ష వంటి వాటితో కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం గమనార్హం..ఇలాంటి కేసులో నిందితులను తక్షణమే అరెస్ట్ చేసే పోలీసులు, మరి ఎందుకు కాలయాపన చేస్తున్నారో అంతుచిక్కకుండా



2లో..

# హుజురాబాద్ కమలంలో.. కలకలం

**ఈటల అనుమాయుల దారి ఎటు..?**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేనా...? సర్వత్ర చర్చ..**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కలిసొచ్చే కాలం వస్తే.. నడిచొచ్చే కొడుకు వస్తాడో.. రాడో తెలియదు కానీ.. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎక్కువ సంవత్సరాలు రాజకీయ దురదృష్టాలు నాటి నుండి నేటి వరకు వెంటాడుతూనే ఉన్నాయి. నాటి ఉమ్మడి రాష్ట్రం నుండి మొదలుకుని నేటి సొంత రాష్ట్రం తెలంగాణ వరకు రాష్ట్రంలో అధికారంలో ఒక రాజకీయ పార్టీ పాలన సాగిస్తుంటే.. శతకోటి ఉపయాలకు, ఆనంత కోటి దరిద్రం వెంబడించినట్లు ఎప్పుడు హుజురాబాద్ నియోజకవర్గంలో అక్కడ అధికార పార్టీకి భిన్నంగా ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ గెలుస్తుంటుంది. చరిత్రను తిరగవేస్తే.. ఎక్కువ సంవత్సరాల కాలంలో హుజురాబాద్ నియోజకవర్గం ప్రతిపక్షంలోని కాలం వెల్లదీసింది. ఇప్పుడు అదే కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ఒక అరుదైన అసెంబ్లీ నియోజకవర్గంగా

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

## కలెక్టర్ పమేలా సత్పతి



16వ పేజీలో...

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ జీవన విధానం, సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.ఆదివారం కరీంనగర్ కోతిరాంపూర్ లోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి జిల్లా కలెక్టర్ బోనాలు సంబంధించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్ చేతుల మీదుగా

# హుజురాబాద్ కమలంలో కలకలం..

(మొదటి పేజీ తరువాయి..)

2021 ఉప ఎన్నిక భారతదేశంలోని 29 రాష్ట్రాలకు శాసనసభ్యుని ఎన్నిక ఎలా ఉంటుందో.. ఆరు మాసాల కాలంలో 140 కోట్ల ప్రజలకు ఈ నియోజకవర్గంలో అనేక రాజకీయ పార్టీల నేతలు పట్టపగలు ప్రజలకు అరుంధతి నక్షత్రాన్ని చూపించినంత పనిచేసిల్లు. ఇక్కడ జరిగిన ఉప ఎన్నిక దేశ చరిత్రలో అత్యంత కాస్ట్లీ ఎన్నికగా నిలిచిపోయింది. ఆనాడు అధికార పార్టీతో పాటు అనేక ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అలగ్జాండర్ ప్రపంచ జైత్రయాత్రకు బయలుదేరినట్లుగా హుజురాబాద్ నియోజకవర్గంలో కాలుమోపిన ఉద్దండులైన రాజకీయ నేతలు.. కాంట్రాక్టర్లు.. రియాల్టర్లు,.. బిల్డర్లు.. ఫైనాన్స్ కంపెనీల అధినేతలు ఎందరో చెప్పుకుంటూ పోతే చరిత్రగా మిగిలిపోతుంది. ఆనాడు ప్రజాస్వామ్యానికి నిలువెత్తు దర్పణంగా ఓటర్ అనే పౌరుడు నీతికి, నిజాయితీకి, నిబద్దదతతో తమ ఓటును యువకులు, యువతులు, స్త్రీలు, పురుషులు, వందలాది కోట్ల రూపాయలు నియోజకవర్గంలో వానజల్లులు కురిసినట్లుగా కురిపించిన ఓటర్లు మాత్ర విలక్షణమైన తీర్పు ఇచ్చారు. అనాడు వచ్చిన ఆ తీర్పుకు 2021 డిసెంబర్ నుండి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు అనాడు ఏడుసార్లు

ఎమ్మెల్యేగా గెలిచిన ఈటల రాజేందర్. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ గడ్డమీద ఈ ప్రజల నీడన రాజకీయ మనుగడ కొనసాగించడానికి ఇక్కడి ప్రజలకు, ఈ జన్మకే కృతజ్ఞుడిగా హైద్రాబాద్‌లోని శామిర్పేట్ అంత గొప్ప భవనం అక్కర్లేదుగానీ, ప్రజలతో కలిసి జీవించడానికి ఓ చిన్నపాటి నివాసం ఏర్పరుచుకుని ఆయన ఇక్కడ ఉండవల్సింది ఉండే.. అంటూ హుజురాబాద్ నియోజకవర్గంలోని విద్యావంతులు, ఉద్యోగులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు భాహాటంగా వారి మనోభావాలను వ్యక్తం పరుస్తున్నారు. అనాడు ఉప ఎన్నికలో గెలిచిన తర్వాత రెండు సంవత్సరాలలో ఈటల మనస్సు ఎక్కడ నోచ్చుకున్నడో.. అప్పటి అధికార ప్రభుత్వం కంటిలో నలుసులాగ.. ఇరకకుండా, కొరకుండా ఎలా రాచి రంపాన పెట్టిందో.. ఆయన మనస్సుకు తెలుసు. నియెజకవర్గ ప్రజల కోసం ఒకనాడు నెలకు 26రోజులు ప్రజల వాకిల్లాలో తిరిగిన ఈటల రాజేందర్ ఉప ఎన్నిక తర్వాత వందరోజులకు ఒకసారి కూడా రాకపోవడంతో ఆయన తీరుపై నియోజకవర్గ ప్రజల మనుస్సు నోచ్చుకుంన్నారు. ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి అసెంబ్లీలో హుజురాబాద్ గడ్డకోసం అధికార పార్టీ ముఖ్యమంత్రులను, మంత్రులతో ఘర్షణ పడ్డ ఈటల రాజేందర్. అనాడు కూడా నియోజకవర్గానికి నిధులు సమకూర్చారు. 2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో ఈటల రాజేందర్ తన రాజకీయ భిక్షపెట్టి దేశంలో గుర్తింపు ఇచ్చిన హుజురాబాద్ ప్రజలను విస్మరించి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై ఉన్న కోపంతో తన మనస్సులో రాజకీయ పరమైన ఆంక్షలు, ఆకాంక్షలు ఎన్నో పెట్టుకుని కన్నతల్లిలాంటి రాజకీయ జన్మనిచ్చిన హుజురాబాద్ నియోజకవర్గంలో ఇక్కడ ప్రజల మనోభావాలు తెలుసుకోకుండా తనదైన ఒంటెద్దు పొకడలతో హుజురాబాద్‌లో ఎడమకాలు మోపి, గజ్వేల్‌లో కుడికాలు మోపడంతో అక్కడిక్కడ ప్రజలు ఈటల రాజేందర్‌కు 2021 ఉప ఎన్నికలో ఇచ్చిన విలక్షణ తీర్పుకంటే అంతకుమించిన ఘోరదిఘోరంగా రెండు చోట్ల పరాజయం పాలవడంతో " రెంటికి చెడ్డ నారయణుడిగా" మిగిలిపోయాడు. ఇక్కడ హుజురాబాద్‌లో 20 సంవత్సరాలుగా కడుపులో పెట్టుకుని కంటిలో కనుపాపగా ఆయన వెంట నాడు బిఆర్ఎస్‌లో ఉప ఎన్నికలో బిజెపిలో ఆయన కోసం జెండాలు మోసి, పరితపించిన కార్యకర్తలు తుఫాన్‌లో కొట్టుకుపోయిన అనాథ పిల్లలలాగా మిగిలిపోయారు. ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలవడం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడడంతో ఈటల రాజేందర్ అనుచరులు కుడిదిలో పడ్డ ఎలుకలాగా వారి పరిస్థితులు దాపరించాయి. ముందుకు పోతే.. ఒక పార్టీ కుమ్ముతుంది. వెనుక్కి పోతే మరో పార్టీ తన్నుతుంది. ఆ పరిస్థితుల్లో హుజురాబాద్‌లోని ఈటల శ్రేణులను విస్మరించి, మల్కాజ్‌గిరి పార్లీమెంట్‌కు పోటీచేసి, గెలుపొందినప్పటికి అక్కడ ఆయన గెలుపు ఇక్కడి ఈటల రాజేందర్ అనుమాయులకు ఈరోజు వరకు వారికి ఎలాంటి ఫలితాలు ఇవ్వలేకపోయింది.

### ఈటల వర్సెస్.. బండి.. మధ్యన నలిగిపోతున్న శ్రేణుల దారి ఎటు..?

తెలంగాణ రాష్ట్రంలో ఒకనాడు భారతీయ జనతా పార్టీకి అంతంత మాత్రంగా అసెంబ్లీ స్థానాలు ఒకటి రెండు పార్లమెంట్ స్థానాలలో విజయం సాధించేవి. భారతీయ జనతా పార్టీలో పుట్టి పెరిగిన బండి సంజయ్ మున్సిపాలిటీ కార్పోరేటర్ మొదలుకుని, ఒక పార్లమెంట్ సభ్యునిగా, ఒక కేంద్ర హోం శాఖ సహాయమంత్రిగా ఆస్థాయికి వచ్చాడంటే ఆయన పార్టీ కోసం చేసిన కృషిని రాష్ట్ర, కేంద్ర బిజెపి అధిష్టానాలు ఏ మేరకు గుర్తించి, అందలం ఎక్కించాయో.. రాజకీయ విశ్లేషకులకు దోహదపడుతున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే ఒకనాడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాజకీయాలలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి, ఓటు హక్కు వినియోగాన్ని ప్రజల్లో చైతన్యం తెచ్చింది. నాటి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్‌టిఆర్) అయితే బిజెపిని తెలంగాణ పల్లెల్లో కొలనులో విచ్చుకుంటున్న కల్వపువ్వులాగా బిజెపి పార్టీని ప్రజల్లోకి తీసుకుపోయింది.. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ కుమార్ తీసుకుపోయిండు అంటే అతిశయోక్తి కాదు. అలాంటి తరుణంలో బిఆర్ఎస్ పార్టీనుండి ఒక రాజకీయ ఉద్యమ పటిమ, ఒక ఏడుసార్లు

ఎమ్మెల్యేగా గెలుపింది, రెండు సార్లు మంత్రిగా చేసిన ఈటల రాజేందర్‌ను బిఆర్ఎస్ పార్టీలో అక్కడ పొమ్మలేన పోగపెడితే ఆనాడు రాష్ట్రంలో ఉన్న క్లిష్టపరిస్థితుల్లో బిజెపి పార్టీలో తీర్థం పుచ్చుకున్న ఈటల రాజేందర్ నాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న బండి సంజయ్‌కుమార్ ఇద్దరు పాలల్లో నీళ్లలాగా బాగానే కలిసిఉన్నారు. ఎక్కడ రాజకీయ పొరబొచ్చాలు వచ్చాయో.. తెలియదుకానీ, అంతర్గతంగా ఒకరి పరాజయాన్ని మరొకరు కోరకునే విధంగా వారిద్దరి మధ్యన నిజంగానే కడుపులో కత్తులు పెట్టుకుని బిజెపి పార్టీ అధిష్టానం ముందు కలిసిఉన్నట్లుగా నటించడం. వారివురు నటనలో జీవించడం జరిగిందని మేధావి వర్గాలు, రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. ఇప్పుడు కేంద్ర స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ఆవులు.. ఆవులు పొట్లాడుకుంటే మధ్యలో లేగల కాళ్లు విరిగిపోయినట్లు హుజురాబాద్ నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు రెండు గ్రూపులుగా విడిపోయారు అంటే అతిశయోక్తికాదు. నియోజకవర్గంలో రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భిఫాంలు బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగానే ఇవ్వడం జరుగుతుందని వదంతులు వినిపిస్తుండగా, తల్లాడిల్లిన బిజెపి శ్రేణులు హైద్రాబాద్ శామిర్పేట్ వెళ్లడంతో కార్యకర్తల మనోభావాలను విని, ఎంపి ఈటల రాజేందర్ మనోధైర్యాన్ని నూరిపోసి, తానే హుజురాబాద్‌లో భిఫాంలు ఇస్తానని ప్రజల వద్దకు గడప గడప వద్దకు వెళ్లి గెలిపించుకుంటానని, అపోహాలు అక్కర్లేదని ఈటల రాజేందర్ అనడంతో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ శ్రేణులు దిక్కుతోచని స్థితిలో వారి రాజకీయ అడుగులు ఎటువైపు వేయాలో..? ఏ దారిన వెళ్లాలో..? అర్థరాత్రి అమవాస్య చీకటిలో నాయకులు, కార్యకర్తలు అటు హైద్రాబాద్‌కు, ఇటు కరీంనగర్‌కు పరుగులు తీస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం బిజెపి శ్రేణులు రహస్య సమావేశాలు, కమలం పార్టీలో కలకలంరేపుతున్నాయి. ఇలాంటి రాజకీయ సంక్షోభంలో బిజెపి పార్టీ శ్రేణులు రేపు జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఆశించిన ఫలితాలు సాధిస్తారా..? రెండు కోతుల గొడవలో మూడు కోతి బాగుపడ్డట్లుగా అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నేతలు ఈ అవకాశాన్ని సాకుగా తీసుకుని, వారి రాజకీయ నైపుణ్యాలను స్థానిక ఎన్నికలలో ప్రదర్శించి లబ్దిపొందుతారా.. అన్న చర్చోపచర్చలు నియోజకవర్గంలో రాజకీయ విశ్లేషకుల్లో, విద్యావంతుల్లో విశ్లేషణలు ముమ్మరం అయ్యాయి.

## ఖాకీలకు ఓ న్యాయం... సామాన్యులకు మరో న్యాయమా....

(మొదటి పేజీ తరువాయి..)

ఉంది. ఇక అట్రాసిటీ కేసులో విచారణ లేకుండ అరెస్టు చేసే పోలీసులు పోలీసు అధికారి నిందితులుగా ఉంటే మాత్రం తాత్సారం చేయడం వెనక ఉన్నతాధికారుల ప్రమేయం ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి. అట్రాసిటీ కేసులో రాజకీయ నాయకులను సైతం వదిలిపెట్టని పోలీసులు, తోటి అధికారిని మాత్రం వదిలిపెట్టడం సొంత శాఖ పై ఉన్న అభిమానంను బయటపెడుతుంది.

రెవెన్యూ ఉద్యోగ సంఘాల జాడేది....?

తోటి ఉద్యోగిని కాపాడుకోవాలని పోలీసులు ప్రయత్నిస్తుంటే, మృతుడు ఓ రెవెన్యూ ఉద్యోగి అయిన అతని కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఏ ఒక్క రెవెన్యూ ఉద్యోగి కూడా డిమాండ్ చేయడం లేదు. సంఘాల పేరిట రాజకీయాలు చేయడం జేబులు నింపుకోవడం తప్ప తోటి ఉద్యోగి చనిపోతే కనీస సంతాప సభ కూడా పెట్టకపోవడం ఉద్యోగ సంఘాల పనితీరును ప్రశ్నిస్తుంది...

ఏది ఏమైనా తోటి ఉద్యోగిని కాపాడుకోవాలన్న ఆలోచన పోలీస్ శాఖలో బలంగా ఉన్నట్లు తెలుస్తున్నా...నిందితులను అరెస్ట్ చేసి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్న బాధ్యత తమపై ఉంటుందని ఖాకీలు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంపై వివరణ కోరేందుకు చొప్పదండి సిఐని, పోన్ లో సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.....

# వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా డెవలప్ చేస్తాం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- బీమేశ్వర ఆలయంలో రూ.3.44కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

వేములవాడ, ప్రభాతవార్త



వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా డెవలప్ చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ భీమేశ్వర ఆలయంలో 3.44కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన ఆలయం, కోడెల మొక్కుల నిలయం, అత్యంత విశిష్టత కలిగిన దేవాలయం వేములవాడ రాజన్న ఆలయమని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, 8 మంది మంత్రుల సమక్షంలో రాజన్న ఆలయ అభివృద్ధికి గత ఏడాదిలో భూమి పూజ చేసుకున్నామని అన్నారు. 2023 బడ్జెట్‌లో 50 కోట్లు, 2024-25 బడ్జెట్‌లో 100 కోట్లు రాజన్న ఆలయం, పట్టణ అభివృద్ధి కోసం కేటాయించారని తెలిపారు. ప్రభుత్వ సూచనలు, సలహాలతో ఇప్పటికే వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టామని తెలిపారు. దానికి రూ.42కోట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. నిర్వాసిఇతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. బీమేశ్వర ఆలయాన్ని కూడా అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రారంభించిన పనులను నెల రోజుల్లో పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ రాధాబాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సెలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ అధికారులున్నారు.

# మీతో మీరే పోటీ పడాలి

**ఖమ్మం, విద్యా విభాగం జూలై 20, ప్రభాతవార్త:**

సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పక్కవారితో పోటీ పడకూడదని మీకు మీరే పోటీ పడాలని.. మీలో ఉన్న ప్రతిభను గుర్తించి దానికి అనుగుణంగా సాధన చేయాలని జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల అటవీ పార్కులో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నోట్ పుస్తకాలు, ఫ్యాడ్స్ , మందులు, జ్యూట్ బ్యాగులు ఉచితంగా పంపిణీ చేశారు. అంతకుముందు అర్బన్ పార్క్ లో చిన్నారులతో కలిసి వనమహోత్సవంలో డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ చిన్ననాటి నుండి తన తండ్రి తనను ప్రోత్సహించేవాడని, తనలోని ప్రతిభను గుర్తించుకునేందుకు తనలో స్ఫూర్తిని నింపాడని అన్నారు. తన తండ్రిలో ఉన్న పాజిటీవ్ ఆలోచనలే తనను ఈ స్థాయికి చేర్చాయని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రి నెగిటీవ్ ఆలోచనలతో కాకుండా పాజిటీవ్‌గా ఆలోచనలు చేయాలన్నారు. అప్పుడే పిల్లలు ఏ లక్ష్యాన్ని అయినా సాధించగలరని అన్నారు. పిల్లల్లో ఉన్న వ్యాధిని చూడవద్దని, వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా వారిని సిద్ధం చేయాలని సూచించారు. సమాజంలో ఐదవ ఫిల్లర్‌గా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థలాంటి సంస్థలు ఉన్నాయని, ఈ సంస్థ ప్రభుత్వం నుండి వచ్చే సాయం కోసం ఎదురు చూడకుండా పిల్లలకు సాయం చేయడం అభినందనీయమని అన్నారు. అర్బన్ పార్క్ పిల్లల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పార్క్‌లో పిల్లలు సెలవు రోజుల్లో సరదాగా గడపవచ్చని అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ అనిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అటవీ శాఖ అధికారులు అండగా నిలబడడం సంతోషంగా ఉనన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రక్తదానం చేసి తమ పిల్లల్లో ధైర్యం నింపారని అన్నారు. ఒక రోజు అర్బన్ అటవీ పార్క్‌లో పిల్లలు సరదాగా గడిపేలా అధికారులంతో కలిసి చేసిన ఏర్పాట్లకు కృతజ్ఞతలు తెలిపారు. 50 మంది చిన్నారులకు మమత మేడమ్ ఉచితంగా నోట్‌బుక్స్, ప్యాడ్స్ అందించారని, అటవీ అధికారులు భోజనాలు ఏర్పాటు చేశారని, ఇలా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం ద్వారా చిన్నారులు నిశ్చింతగా ఉంటున్నారని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

◆ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి

జిల్లా అధ్యక్షులు జంగా జక్రధర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు జంగా జక్రధర్ రెడ్డి అన్నారు. బిజెపి అధిష్టానం పిలుపు మేరకుపర్యావరణ పరిరక్షణ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపాలిటీలోని 32 వార్డుల్లో ఆదివారం మొక్కలు నాటారు. అదేవిధంగా వివిధ రకాల మొక్కలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ హితానికి ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని, అవి చెట్లుగా ఎదిగేంత వరకు సంరక్షి ంచాలని సూచించారు. అంతేగాకుండా ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. రాష్ట్రంలో ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగి పొల్యూషన్ వల్ల మనం పీల్చే గాలి కూడా కలుషితమైందని, రైతులు పండిరచే పంటలలో కూడా విషపూరితమైన రసాయనాలు వాడి అలాంటి ఆహార దినుసులు మనము తినడం వలన ప్రాణాంతక రోగాలకు గురవుతున్నామని అన్నారు. రైతులు ప్రకృతి సేంద్రియ వ్యవసాయం చేసి పంటలు పండిరచాలని, కల్తీ లేని ఆహారం, దినుసులు ప్రజలకు



అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడీ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ పల్లె సదానందం, జిల్లా నాయకులు మోటం నర్సింగ్గం, పర్యావరణ కమిటీ పెద్దపల్లి మున్సిపల్ కన్వీనర్ మెరుగు రవీందర్, గణవేన రాజేందర్, ముత్యాల సంతోష్, కాసుల కొట్టు విజయ్, రాజం, కొమురయ్య, భూతగడ్డ నరేష్, భూతగడ్డ సారయ్య తది తరులున్నారు.

# షిఫ్ట్‌కి ఇద్దరు పంపు ఆపరేటర్లను కేటాయించాలి

◆ఎఐటియుసి ఆర్జీ I బ్రాంచి సహాయ కార్యదర్శి

రంగు శ్రీను డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని గోదావరి నది వద్ద యాజమాన్యం ఏర్పాటు చేసిన ఇన్‌టెక్ వెల్ వద్ద షిఫ్ట్‌కు ఇద్దరు పంపు ఆపరేటర్లు విధులు నిర్వహిం చాల్సి ఉండగా, యాజమాన్యం ఒక్కరికే అవకాశం కల్పించడం ద్వారా అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉందని, ఇద్దరు పంపు ఆపరేటర్లను కేటాయించే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం గోదావరి నది వద్ద ఉన్న సింగరేణి ఇంటెక్ వెల్‌ను ఆయన సివిల్ డిపార్ట్మెంట్ ఎఐటియుసి కార్యదర్శి దాసరి శ్రీనివాస్, ఇతర నాయకులతో కలిసి ఇంటెక్ వెల్ పరిసర ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడారు. ఆదివారం ప్లే డే సందర్భంగా మొదటి షిఫ్ట్‌లో ఇద్దరు పంపు ఆపరేటర్లను కేటాయించాల్సి ఉండగా సూపర్ వైజర్ అశోక్ కుమార్ ఒక్కరినే కేటాయించడం సరైంది కాదని ఆయన అన్నారు. గత వారం డ్యూటీలు నిర్వహిస్తున్న పంప్ ఆపరేటర్‌కి గుండె నొప్పి రావడంతో, ఇంకొక పంప్ ఆపరేటర్ సహాయంతో హాస్పిటల్‌కి తీసికెళ్ళడం జరిగిందని ఆయన అన్నారు. సంబంధిత హాస్పిటల్ డాక్టర్లు ఆ పంప్ ఆపరేటర్‌ని పై స్థాయి హాస్పిటల్‌కి రెఫర్ చేయడం జరిగిందని, పరిస్థితులు ఇలా ఉన్నాయి కాబట్టి ప్రతి రోజు షిఫ్ట్‌కి ఇద్దరు పంప్ ఆపరేటర్‌లను కేటాయించాలని, అదేవిధంగా ఇక్కడ ఉన్న స్మశాన వాటికలో నిత్యం మరణించిన వారి అంత్యక్రియలు జరుగుతాయని, అదేవిధంగా ఇంటెక్ వెల్ వద్ద విపరీతంగా శబ్దం వస్తుందని, దీని వల్ల పని చేస్తున్న కార్మికులు అనారోగ్యాలకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. యాజమాన్యం స్పందించి ఇంటెక్ వెల్ వద్ద షిఫ్ట్‌కు ఇద్దరు పంపు ఆపరేటర్లు విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు తాని రాజబాబు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నీడ ఆధ్వర్యంలో చిన్నారులకు స్నాక్స్


గోదావరిఖని, ప్రభాతవార్త



హైదరాబాద్‌కి చెందిన దంపతులు రావి పద్మావతి రామ్మూర్తి నాయుడుల కుమారుడు సిద్ధార్థ ప్రతిష్టాత్మకమైన ఐఐటి ఢిల్లీలో సీటు సాధించిన సందర్భంగా గోదావరిఖని చంద్రబాబు నాయుడు కాలనీలో నిరుపేద పిల్లలకు నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ చేతుల మీదుగా స్నాక్స్, స్వీట్స్, డ్రిరక్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో నీడ సభ్యులు రావుల శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జేఏసీ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

సుల్తానాబాద్ ప్రభాతవార్త



గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం పెద్దపెల్లి జిల్లా జేఏసీ చైర్మన్ గా మండలంలోని గర్రెపల్లి గ్రామపంచాయతీ కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న జొన్నకోట వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలోని కారోబార్లు అందరు కలిసి వెంకటేశును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయనను మార్కెట్ కమిటీ చైర్మన్ మునిపాల ప్రకాష్ రావు, కల్లేపల్లి జానీ, చిలుక సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చక్రధర్, బండారి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్ తో లేగ దూడ మృతి

◆ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలం చెంజర్ల గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష ్య కారణంగా ఓ రైతుకు చెందిన లేగదూడ విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం..చెంజర్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ పొలం ఒడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ 4 ట్రాన్స్ ఫార్మర్ గద్దెకు ఉన్న ఎర్త్ తీగకు కరెంట్ సరఫరా జరుగుతుంది.మేత కోసం వెళ్లిన లేగదూడకు ఎర్త్ తీగ తాకడంతో కరెంట్ షాక్ తో లేగ దూడ అక్కడికక్కడే మృతి చెందిందని బాధితుడు తెలిపాడు.ఎర్త్ తీగకు విద్యుత్ సరఫరా జరుగుతుందని విద్యుత్ అధికారులు,సిబ్బందికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రైతు ఆరోపించాడు. విద్యుత్ అధికారుల నిర్లక్ష ్యం కారణంగానే లేగదూడ మృతి చెందినట్లు తెలిపాడు. అదే విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు మనుషులకు తగిలి ఉంటే పరిస్థితి ఏమిటి అని పోయిన ప్రాణాలను అధికారులు తీసుకువస్తారా అని అధికారులపై రైతు మండిపడ్డారు. లేగదూడ మృతితో సుమారు రూ.30 వేలు నష్టం జరిగిందని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశాడు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన చిలివేరి అశోక్ 36 సంవత్సరాలు అను వ్యక్తి పెళ్లి అవడం లేదని తీవ్రంగా నిరాశ చెంది ఈనెల 11వ తేదీ రోజున గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొం దుతూ ఆదివారం రోజు ఉదయం 10 గంటల సమయంలో మరణించినట్లు తండ్రి మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

## నూతన నియామకం

గోదావరిఖని, ప్రభాతవార్త

బిఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ 28వ డివిజన్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ చేరాల ఋషేంద్రం నియమితులయ్యారు. ఈ మేరకు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆయనను నియమిస్తూ ఆదివారం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చేరాల ఋషేంద్రం మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీ 28వ డివిజన్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నారదాసు మారుతి, మైస రమేష్, కొలుగోరి సాయి, కళ్యాణ్, కల్వల సాగర్, నిట్టూరి రాజు తదితరులున్నారు.

## కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలోని శ్రీ ఆది మల్లికార్జున స్వామి దేవాలయంలో శ్రీ ఆది మల్లికార్జున స్వామి పెద్దపట్నం, కల్యాణ మహోత్సవంలో ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, తాటిపాముల శంకర్‌తోపాటు పలువురు నాయ కులు, కార్యకర్తలున్నారు.



# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :** గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సీపీఐ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివారం చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్య క్రమానికి హాజరైన ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా కాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలలో పారదర్శకత ఉండాలన్నారు. అర్హులైన పేద ప్రజలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, దరఖాస్తు చేసుకున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులకు ఇంకా పింఛన్లు మంజూరు కాలేదని వీరిపై ప్రత్యేక దృష్టి సారించి మంజూరు చేయించాలని కోరారు. గుండ్రాంపల్లి నుంచి వెల్లంకికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయమై, కంకర పైకి తేలిపోయిందని, దీని వల్ల ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం కాలువపై నిర్మించిన కల్వర్టు వద్ద రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో కోల్పోయిన డ్రైనేజీని నిర్మించి, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వెంటనే ఆయా పనులను ప్రారంభించి పూర్తిచేసేలా అధికారులను ఆదేశించాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు, మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, గ్రామశాఖ సహాయ కార్యదర్శి సీమ అంజయ్య, నాయకులు పానుగుళ్ల శివ, జిల్లా లింగస్వామి, బూన సాయికృష్ణ, బొడిగె లింగస్వామి, గోపగోని శేఖర్, సీమ వెంకటేశం, బుస్సు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్జీమండీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేముల





**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన బోనాల మహోత్సవాలు నగరంలో ఘనంగా కొనసాగు తున్నాయి. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం సబ్జీమండీ ప్రాంతంలోని ప్రసిద్ధ మహంకాళి అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకుల నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సు లతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని కోరు కుంటున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం దేవతలను ప్రార్థించడం మన సంప్రదాయాల్లో భాగమని, ముఖ్యంగా తెలంగాణ ప్రజల జీవితాల్లో బోనాల ఉత్సవాలు విశిష్టతను కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, తాళ్లవెల్లంల మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :** గతంలో పేదలకు ఇళ్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు కూడా తమ సర్కారే ఇస్తున్నదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి, ఆరెగూడెం, చిన్నకాపర్తి, బోయగుబ్బ, గుండ్రాంపల్లి, వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో ఆదివారం లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు కూడా ఆ పార్టీ ఇవ్వలేదని, ఎంతోమంది ఆశతో ఇండ్ల కోసం ఎదురు చూసి విసిగిపోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. విడతల వారీగా ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇస్తామన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు గృహాలను నిర్మించుకోవాలని, సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు.ప్రజాపాలనలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లకే ఉచిత గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. కేవలం 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుల అకౌంట్లలో జమ చేసి ప్రజాప్రభుత్వం చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించిందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే, మరింత అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. ఈకార్యక్రమాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, ఎంపీడీవో జయలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, కంచర్ల వెంకట్ రెడ్డి, పోకల దేవదాసు, జనగాం రవీందర్ గౌడ్, బట్టు అయిలేష్, నమ్ముల విజయ్ కుమార్, బోయపల్లి వెంకన్న, నీలకంఠం లింగస్వామి, మేడి కృష్ణయ్య, సుర్కంటి వెంకట్ రెడ్డి, రేగులగడ్డ నర్సింహ, బొంతల అంజిరెడ్డి, దేశబోయిన మల్లమ్మ, అద్దెల లింగారెడ్డి, ఆవుల సుందర్, పాలకూరి వెంకన్న, వలిగొండ సత్యనారాయణ, దుబ్బ కుమారస్వామి, బండ గిరిజ అంజయ్య, అంతటి నర్సింహ గౌడ్, బత్తుల మల్లేష్, చెరుకు స్వామి, పంతంగి రంగారావు, ఆవుల రమేష్, రుద్రారపు శ్రీను, చీమల వీరేశం, ఎదుళ్ల అజిత్ రెడ్డి, దోర్నాల రామచంద్రం, గోలి గణేష్, బత్తుల శారద, వలిగొండ సోమయ్య, బాజ నర్సింహ, మామిడి నగేష్, గోపగోని నర్సింహ, బుస్సు శ్రీను, బుస్సు మధుసూదన్, దేశపాక మధు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## గడి గురుజు ప్రాంతంలో నూతన కట్టడాలకు అనుమతి

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల లోని గడి గురుజు ప్రాంతంలో నూతన కట్టడాలు అనుమతి ఇస్తూజిల్లా కలెక్టర్ కార్యాలయానికి, కోరుట్ల మునిసిపల్ కార్యాలయానికి జీ.ఓ పంపినట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. కోరుట్ల గడి గురుజు ప్రాంతంలో 300 ఫీట్ల లోపు నూతన కట్టడలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో కోరుట్ల గడి గురుజు ప్రజలు ఎమ్మెల్యే తెలుపగా, స్పందించిన ఎమ్మెల్యే ఈ నెల 12న ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసి ఇట్టి విషయం తెలుపగా మంత్రి స్పందించి ఆ విషయంపై పూర్తి స్థాయిలో తెలుసుకొని ఆ ప్రాంతంలో మెమో 8/2153/2013 ప్రకారం గడి గురుజు ప్రాంతంలో 15 ఫీట్ల పరిధిలో ఎలాంటి నిర్మాణాలు ఇతర కార్యకలాపాలు అనుమతులు జారి చేయవద్దని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మిగిలిన ప్రాంతంలో 15 ఫీట్ల పరిధి దాటి ఇళ్ళు నిర్మించుకోవడానికి అనుమతులు జారీ చేయాలని వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ జయేష్ రంజన్ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఈ విషయంలో ఎమ్మెల్యే అభ్యర్థనను మన్నించి 15 ఫీట్ల పరిధి దాటి ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చని తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం స్థానిక కోరుట్ల గడి గురుజు కాలనీవాసులకు తెలియజేయగా కోరుట్ల ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవార్ల కు బోనాలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని రాంనగర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఊరపోచమ్మ, మహాలక్ష్మి, ఐజేతుల పోచమ్మ తల్లులకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గంగాపుత్ర సంఘ మహిళలు పెద్ద ఎత్తున బోనాలను ఊరేగింపుగా అమ్మవారి ఆలయాలకు తీసుకువచ్చి నైవేద్యంగా బోనాలను సమర్పించి భక్తులు తీర్చుకున్నారు. తెలంగాణ సంస్కృతి లో భాగంగా ఆషాడ మాసానికి ప్రత్యేకత ఉందని, ప్రతి ఆషాడ మాసంలో రాష్ట్రంలోని అన్ని కులాల సంఘాల సభ్యులు గ్రామ దేవతలను పూజించుకొని ఆనందంగా గడుపుతారని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాడవేని నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘంఅధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు గడ్డం అశోక్, దొప్పల రాజం, దువ్వక లింగన్న, తోకల శ్రీనివాస్, కోలకాణి రాజు, స్వప్న, ఆసమ్మ, లక్ష్మి, లాస్య, నీల, లక్ష్మి, వీణ, ప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ గైనకాలజిస్ట సదస్సులో కోరుట్ల స్వాతి అనూప్ రావు



**కోరుట్ల, ప్రభాతవార్త :** హైదరాబాద్లో నిర్వహించిన అంతర్జాతీయ గైనకాలజిస్టుల సదస్సులో కోరుట్ల డాక్టర్ స్వాతి అనూప్ రావు కు ప్రసంగించారు. మహిళలు పున రుత్పత్తి వ్యవస్థ పై ఆమె మాట్లాడిన అంశాలు అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న వైద్యులను ఆకట్టుకున్నాయి. సుమారు 18 వేల మంది వైద్యులు పాల్గొన్న ఈ సదస్సులో కోరుట్ల సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సిటి అనుపురావుకు ప్రసంగించే అవకాశం దక్కడం విశేషం. అంతర్జాతీయ సదస్సులో కోరుట్ల డాక్టర్ కు అవకాశం దక్కడం పై జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఐఎంఏ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు రీయింబర్స్‌మెంట్ తిప్పలు తీర్చాలి

### తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల వైద్య ఖర్చుల రీయింబర్స్ మెంట్ కోసం ఎదురు చూస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ దాదాపు 20 వేల అప్లికేషన్లు వివిధ దశల్లో పెండింగ్ లో ఉండగా ఉద్యోగులకు రూ.3 లక్షలు, పెన్షనర్లకు రూ.2 లక్షల వరకు వైద్య ఖర్చులు డీఎంఈ ఆమోదంతో తిరిగి చెల్లించాల్సి ఉండగా ఏడాదికిపైగా సమయం తీసుకోవడం తో క్యాన్సర్, కిడ్నీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బా ధపడుతున్న వారు మరింత కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పందించి, మెడికల్ రీయింబర్స్ మెంట్ అప్లికేషన్లను త్వరగా పరిష్కరించి బకాయిలను క్లియర్ చేయాలని



డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు కె.సత్యనారాయణ, దిండిగాల విఠల్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం అండ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కోనాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదే విధంగా కోనాపూర్ గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకొని గత పది సంవత్సరాలలో పూర్తికాని పనులను పూర్తి చేస్తున్నారని, కోనాపూర్ రోడ్డు, బ్రిడ్జి కోసం ఆరు కోట్ల రూపాయల నిధుల మంజూరు తో పాటు మంజూరుతో పాటు విద్యుత్ కొరత ఉన్నదని తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కొడిమ్యాల రాజనర్సింగరావు,



మాజీ కేడీసీసీబి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు కదారి మల్లేశం, గంగుల మల్లేశం, డైరెక్టర్లు పాపిరెడ్డి, లక్ష్మీరాజం, గ్రామ శాఖ అధ్యక్షులు పులి రవీందర్, వినోద్, గణేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రవణ్, నర్సయ్య, సంతోష్, విజయ్, జీవన్, గోల్కొండ రాజు, మహేష్, అంజయ్య, తిరుపతి, దుర్గయ్య, రాజ్యు, రాజేశం, సోమ వెంకటేష్, రాజు, మధు, అనిల్, వినోద్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, శశికుమార్, రాజు, ప్రసాద్, మధు, తిరుపతి రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఒలింపియాడ్‌లో జ్యోతి విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల పట్టణంలోనీ జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 6 వ తరగతి విద్యార్థిని రిశ్విత ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ వారు ఫిబ్రవరి లో నిర్వహించిన ఇంటర్నేషనల్ మాథెమాటిక్స్ ఒలిం పియాడ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబ రిచి రాష్ట్ర స్థాయిలో 7 వ ర్యాంక్, జిల్లా స్థాయిలో 1వ ర్యాంక్ సాధించి స్కూల్ కి మరియు జిల్లా కి గర్వ కారణంగా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్‌రావు విద్యార్థిని రిశ్విత ను సన్మానించారు.ఆమె కి గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రం, క్యాష్ ప్రైజ్ చెక్‌ను అందచేశారు. పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు మాట్లాడుతూ జ్యోతి హై స్కూల్ అకాడమీ లో మేము ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల్లో విజ్ఞానం పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్నాం. మా టీచింగ్ మెథడాలజీ, రివిజన్ ప్లాన్లు, అనలిటికల్ థింకింగ్‌పై దృష్టి పెట్టడం వల్లే విద్యార్థులు ఇటువంటి విజయాలు సాధిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్‌రావు, శ్రీధర్ రావు, మోనికరావు, అజిత, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ విద్యలో ప్రాథమిక దశ నుంచే ప్రోత్సాహం

◆ శ్రీ చైతన్య స్కూల్ స్పెల్ బీ కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఇంగ్లీషు నేర్చుకోవడం , మాట్లాడడం ఎంతో అవసరమని విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ఆంగ్ల విద్యపై పట్టుదల పెరిగేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ జగిత్యాల బ్రాంచ్ 1 ప్రిన్సిపల్ డాక్టర్ సచిన్ అన్నారు. విద్యార్థుల్లో ఆంగ్ల విద్య నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఆదివారం విద్యార్థులకు స్పెల్ బి కార్యక్రమం కింద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఆంగ్ల విద్య నైపుణ్యాలను ప్రదర్శించి ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ప్రశంసలను పొందారు . ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు నిర్వహించిన స్పెల్ బి ప్రత్యేక ఆంగ్ల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల మానసిక అభివృద్ధికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# పోలీస్ మిత్రుల 36వ సంవత్సర ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.



జగిత్యాల పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో హోదాలకు అతీతంగా 1989 కు చెందిన పోలీస్ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 1989 బ్యాచ్ కు చెందిన బాణాల రాజేందర్ ఇన్స్పెక్టర్ ఇంటలిజెన్స్ హాజర య్యారు ఈ కార్యక్రమం జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్ ఐ రాజేష్ ని శ్రీనివాస్. బోయిని శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ మరియు జగిత్యాల ఇంటలిజెన్సీ నియోజకవర్గం ఇంచార్జ్ వావిలాల గంగాధర్ హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఐఎంఏ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు.ఐ ఎం ఏ క్రికెట్ లీగ్ మ్యాచ్ సందర్భంగా హోరా హో పోటీలో డాక్టర్ రామ కృష్ణ టీమ్ పై డాక్టర్ జైపాల్ రెడ్డి టీమ్ గెలుపొందింది.గెలుపొందిన జైపాల్ రెడ్డి టీమును పలువురు అభినందించారు.సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు , శరీరం దృఢత్వంగా పెంపొందుతుందని పేర్కొన్నారు ఆటలలో గెలుపు ఓటములు సహజమని ఓటమి గెలుపుకు నాందిగా భావించాలని పేర్కొన్నారు. ఈ క్రికెట్ మ్యాచ్ లో పలువురు రైతులు పాల్గొన్నారు

# మూతపడ్డ ప్రభుత్వ పాఠశాల

◆ఇబ్బందుల్లో విద్యార్థులు

ప్రభాతవార్త కొనరావుపేట

సర్కార్ పాఠశాల మూతపడడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కోనరావుపేట మండలం మరిమడ్ల అమ్లెట్ గ్రామమైన మహమ్మద్ హుస్సేన్ పల్లెలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూతపడింది. ఇందులో 15 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులు పనిచేసే వారు కానీ ఈ సంవత్సరం ప్రభుత్వం ఈ పాఠశాలను మూసి వేయడంతో అహ్మద్ హుస్సేన్ పల్లె నుండి మరిమడ్ల ప్రభుత్వ పాఠశాలకు సుమారు కిలోమీటర్ విద్యార్థులు నడిచి వెళుతున్నారు. అహ్మద్ హుస్సేన్ పల్లె గ్రామ ప్రజలు ఎలాగైనా పాఠశాలను తెరిపించి విద్యార్థులకు అందుబాటులో ఉండే ఈ పాఠశాలను ప్రారంభించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ను కోరారు.



## జాతీయ రహదారిపై గుంతలు పూడ్చిన మున్సిపల్ కార్మికులు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాలతో జాతీయ రహదారిపై పలు ప్రదేశాలలో గుంతలు ఏర్పడి ప్రజలకు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా,వాటిని గుర్తించి సిమెంట్ కంకర వేయించడం జరుగిందని కమిషనర్ తెలిపారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలోని బస్ డిపో వద్ద,పాత బస్టాండ్,పోలీస్ స్టేషన్ దగ్గర రోడ్డుపై గుంతలు ఏర్పడటం వలన సిమెంట్ కంకర ద్వారా గుంతలను పూడ్చడం జరుగుతుందని తెలిపారు.అలాగే వార్డులలో ఏర్పడిన గుంతలను గుర్తించి మొరం పోయించడం జరుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో ముజీబ్,లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## డిఎల్ఎఫ్ ఉమ్మడి జిల్లా సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త

దళిత లీడర్ షిప్ ఫోరం (డిఎల్ఎఫ్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఫోరం పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి లంక సురేష్ పాల్గొన్నారు. దళితుల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలని, భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎఫ్ ఫౌండర్ లెల్ల సురేష్, రాష్ట్ర ఇన్‌చార్జి పాలడుగు శ్రీనివాస్, మేరి మాదిగ, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి గజ్జెల స్వామి, మల్లయ్య, గొర్రె రాజయ్య, మాజీ జడ్పీటీసీ స్వరూప, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా జేఏసీ చైర్మన్ కు ఘనంగా సన్మానం

సుల్తానాబాద్ ప్రభాతవార్త



గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం పెద్దపెల్లి జిల్లా జేఏసీ చైర్మన్ గా మండలంలోని గర్రెపల్లి గ్రామపంచాయతీ కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న జొన్నకోట వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలోని కరోబార్లు అందరు కలిసి వెంకటేషను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయనను మార్కెట్ కమిటీ చైర్మన్ మునిపాల ప్రకాష్ రావు, కల్లేపల్లి జానీ, చిలుక సతీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చక్రధర్, బండారి రమేష్, తదితరులు పాల్గొన్నారు

## పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన పోసాని పాపయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆదివారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# శభాష్ వెంకట్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :






మంచి పనులు చేయాలని తలంపు మనలో ఉంటే చేయడానికి ఎవరు చెప్పా ల్సిన అవసరం లేదు ఇందుకు ఉదాహరణ ఇబ్ర హీంపట్నం వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి నిదర్శనం. నిత్యం వందలాది మంది రోడ్డుపై ప్రయాణం చేస్తూ ఉంటారు. కాని గుంతల మయమైన రోడ్డును పట్టించుకునే వారు లేకపోయారు. దీంతో ప్రజల సౌకర్యార్థం గుంతలను పూడ్చివేయాలని ఉద్దేశంతో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, అమ్మక్క పేట గ్రామానికి చెందిన ఎలాల వెంకటరెడ్డి తన ఉదారతను చాటుకుని మేడిపల్లి క్రాసింగ్ మూల మలుపు వద్ద గుంతల మయమై ఉన్న రోడ్డును తన సొంత డబ్బులతో మట్టి పోసి బాగు చేయించారు. ఇదిలా ఉంటే గత నాలుగు రోజుల క్రితం మెట్పల్లి కి వెళ్లి క్రమంలో అర్బన్ కాలనీ సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద రహదారిపై గేటు పడినప్పుడు 20 నుంచి 30 నిమిషాలు ప్రజలు నిరీక్షి ంచవలసిన పరిస్థితి ఉంది. రైల్వే పక్కన ఉన్న బ్రిడ్జి కింద బురదమయంతో ద్విచక్ర వాహనాలు వెళ్లకుండా బురదమయంతో ఉన్న రహదారిని వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి మొరం పోయించి ఆ రోడ్డును ప్రయాణికుల సౌకర్యంగా బాగు చేయించారు. ఈ రెండు చోట్ల రోడ్డును బాగు చేయడానికి సుమారుగా ఆయనకు పదిహేను వేల నుండి 20వేల రూపాయల వరకు ఖర్చు వచ్చినట్లు వివరించారు. రోడ్డు దుస్థితిని చూసి బాగు చేయాలి అనే తలంపుతో మాత్రమే ఈ పనులు చేసినట్లు ఆయన వివరించారు. రోడ్డును బాగు చేయించిన వెంకటరెడ్డిని ఇబ్రహీంపట్నం మండల ప్రజలు ఆ రహదారి వెంబడి వెళ్లే ద్విచక్ర వాహనదారులు వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం విడనాడాలి

ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను విడనాడాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ అన్నారు. ఐఎఫ్‌టియు పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం గోదావరిఖని గాంధీ నగర్‌లోని కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి, రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కెజిబివిలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది జీతాలు పెంచకుండా అధిక పని చేయిస్తూ శ్రమను దోపిడి చేస్తున్నారని అన్నారు. తక్షణమే కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి దారులకు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం జీవో నంబర్ 282ను చట్టబద్ధం చేసిందని, 8 గంటల నుండి 10 గంటలు పెంచడం వలన కార్మికుల శ్రమ దోపిడీ గురవుతారన్నారని, పని గంటల పెంపు జీఓ రద్దు చేయాలనీ అన్నారు. సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, ఈదునూరి రామకృష్ణ, రాజేశం, ఎం.దుర్గయ్య, జి.మల్లేశం, బి.బుచ్చయ్య, పి.స్వామి, కె.ఎల్లయ్య, బి.కొమురయ్య, తొట్ల రాయమల్లు, చింతల శేఖర్, ఎస్.ప్రసాద్ తదితరులున్నారు.






## ఎస్ఆర్ఎస్పి నీటిని వదిలి రైతు ఇబ్బందులు తీర్చాలి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గ రైతులకు వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రభుత్వం వెంటనే ఎస్ఆర్ఎస్పి నీటిని వదిలి రైతుల సమస్య పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.పట్టణ శివారులో విదిత్ రెడ్డి గార్డెన్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓజ్జల శ్రీనివాస్,పుల్ల జగన్ గౌడ్ ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ..వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని,నార్లు పోసి నీటి కోసం ఎదురుచూస్తున్నారని, ఎస్సారెస్పీ నీటి విడుదల కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నా, అధికారులు మాత్రం నీటిని విడుదల చేయకపోవడంతో నారుమడులు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోవడానికి అవకాశం ఉందని అన్నారు.రైతులు నష్టపోకుండా ఉండాలంటే తక్షణమే ఎస్సారెస్పీ నుండి నీటిని విడుదల చేసి రైతును ఆదుకోవాలని ఈసందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేంద్రప్రసాద్,శివచరణ్, గంగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న పది లారీల పట్టివేత

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని రాజేశ్వర్ రావుపేట, సత్తక్కపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా,అక్రమంగా ఇసుక తరలిస్తున్న 4 లారీలను,అలాగే బండ లింగాపూర్ గ్రామ శివారులో 6 లారీలు ఆదివారం పట్టుకున్నట్టుగా మెటుపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కాంతయ్య తెలిపారు. పట్టుకున్న 10 ఇసుక లారీలను ఇబ్రహీం పట్నం పోలీసులకు అప్పగించగా.. లారీల యజమానులు, డ్రైవర్ లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కస్తూర్బా పాఠశాల్లో వైభవంగా బోనాల పండుగ

అన్నపురెడ్డిపల్లి, జూలై 19(ప్రభాతవార్త):



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైనా బోనాల పండుగను అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా పాఠశాల్లో శనివారం ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. రాష్ట్రం పండుగగా గుర్తింపుపొందిన బోనాల పండుగను ప్రతి ఏటా ఆషాడ మాసంలో మహిళలు ఆసక్తిగా నిర్వహించుకుంటారనే విషయం పాఠకులకు విధితమే. తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రాముఖ్యమైన బోనాల పండుగను పురస్కరించుకుని కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు కొత్త కుండల్లో నైవేద్యం తయారుచేసి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో విద్యార్థులతో కలిసి బోనాలు సమర్పించారు.ముఖ్యంగా విద్యార్థినిలు ప్రదర్శించిన మహంకాళీ రూపం పలువురిని ఆకర్షించింది.

# 10 ఏళ్ల తర్వాత కొత్త రేషన్ కార్డులు పంపిణీ



ముస్తాబాద్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఏఎంఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు అధికారులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం వాళ్ళది , వచ్చిన రెండు సంత్సరాల కాలంలోనే నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభ్నుత్వది అన్నారు. రేషన్ కార్డు అనేది కేవలం పేద మధ్యతరగతి పేద బిడ్డల భావోద్వేగం అన్నారు. లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తూ ఉంటే ఇన్నేళ్ల ఈ రాజకీయ జీవితంలో ఈరోజు చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళామూర్తులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది , అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము అన్నారు. మహిళలకు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఇస్తే కొందరు బీఆర్ఎస్ నాయకులు అవహేళన చేశారు అయినా మన కలెక్టర్ మరియు ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ మణులకు ఇచ్చి ఏ ఒక్క ఆటంకం లేకుండా ఆఖరి గింజ వరకు కొన్నారు చరిత్ర సృష్టించారు అన్నారు

## కాంగ్రెస్ హయంలో పేదింటి కల సహకారం



గంభీరావుపేట, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదింటి కళ సహకారం అవుతుందని సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. తహసిల్దార్ మారుతి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మండల వ్యాప్త నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కేకే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పది సంవత్సరాల బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏనాడు పట్టించుకోని ఒక్క రేషన్ కార్డు పంపిణీ చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తూ సన్నబియ్యము పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఎనిమిది లక్షల కోట్ల అప్పులతో ఉన్న రాష్ట్రాన్ని ఒకవైపు అప్పులు తీర్చుతూ మరోవైపు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలుపరుస్తుందన్నారు. రాష్ట్ర పరిస్థితిని అధిగమిస్తూ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఒక్కొక్కటి అమలు చేస్తుందన్నారు. ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వము 24 వేల కోట్ల రుణమాఫీ,తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా అమలు చేసినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా అన్ని కులాలు, అన్ని మతాల సబ్బండ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. పది ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వము ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందివ్వలేదన్నారు. బిఆర్ఎస్ హయంలో ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిగా ఉన్న సిరిసిల్ల నియోజకవర్గ మాజీ మంత్రి కేటీఆర్ తొమ్మిదో ప్యాకేజీ పనులు చేయడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. అదే 10, 11 ప్యాకేజీ కింద హరీష్ రావు పనులు పూర్తిచేసుకుని వారి ప్రాంతానికి నీటిని మళ్లించుకున్నారని విమర్శించారు. వారి ప్రభుత్వ హాయంలో కోట్లు దండుకొని వారి కుటుంబీకులు బాగుపడడమే తప్ప రాష్ట్రంలోని పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు .ఈ ప్రాంత ప్రజలపై ప్రేమ ఉన్నట్లయితే కేటీఆర్ 9వ ప్యాకేజీ పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మండల వ్యాప్తంగా 940 నూతన రేషన్ కార్డులు, 2921 కొత్తగా పేర్లు నమోదు జరిపి వారికి రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని సాధించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలని మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్షీ్మనారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో రెడ్డబోయిన గోపి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలు మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్షి్మనారాయణ వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు హాజరయ్యారు. అనంతరం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు



సంక్షేమ పథకాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే అందిస్తుందని వివరించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదే అన్నారు. వారి కష్టం ఎప్పుడూ మర్చిపోము. భారత ప్రధాని మోడీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని ,రైతులకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో మతం పేరుమీద ఓట్లు అడిగిన పార్టీ కాంగ్రెసని అన్నారు

## మృతుల కుటుంబాల పరామర్శ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని దాచారం గ్రామంలో జక్కుల బలరాం,గాలిపెల్లి గ్రామంలో దండి శ్రీనివాస్,దున్నిపోతుల తారవ్వ ఇటీవల ఆకస్మికంగా మరణించగా బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు.పేదలకి ఏ కష్టం వచ్చినా ఫౌండేషన్ తోడుగా ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమం లో కంచె మహేందర్,ఎల్లెంకి శ్రీనివాస్,దండవేణి రజనికాంత్,జాప శ్రీనివాస్ రెడ్డి,మాడె రాజారెడ్డి, మారవేణి శ్రీశైలం, గజ్జల రాయమల్లు, దాసరి నరసయ్య,కేశవేని భూమేష్, సుదగొని శ్రీకాంత్, సింగిరెడ్డి మధుకర్ రెడ్డి,కుర్ర సురేష్, పిండి శ్రీనివాస్ రెడ్డి,మల్లేశం , కొమురయ్య, మహేష్, రాములు,శ్రీను,అంజలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాల హాస్టల్ విద్యార్థుల నీటి సమస్యను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ సందీప్ ఝూ ఆదివారం పరిష్కరించారు.గత కొద్దీ రోజులుగా మంచి నీటి కొరత ఏర్పడటంతో వార్డెన్ ఫోన్ ద్వారా ఎమ్మెల్యే కు సమాచారం ఇవ్వడముతో వెంటనే స్పందించారు. సిరిసిల్లా జిల్లా కలెక్టర్ కు సమాచారాన్ని ఇచ్చి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరడంతో ఆదివారం కొత్త బోరు వేయించి నీటి సమస్యను తీర్చారు.తక్షణమే స్పందించి హాస్టల్లో నీటి సమస్యను పరిష్కరించిన గౌరవ మనకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకు, కలెక్టర్ సందీప్ ఝూకు, సహకరించిన మాజీ ఎంపిపి రమణారెడ్డికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

# సిరిసిల్ల వార్త



## జయశంకర్ నిర్మాణ పిల్లర్ కూల్చివేయడం విచారకరం

ప్రభాతవార్త:గంభీరావుపేట



మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్మించ తలపెట్టిన పిల్లర్ ను కూల్చివేయడం విచారకరమని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు, ఆదివారము విగ్రహ నిర్మాణ పనులను అడ్డుకొని కూల్చివేసిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. తెలంగాణ బతుకు ఇది అని అడుగులు వేయించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. మాకు రాని ఆలోచన మండల విశ్వబ్రాహ్మణులు ముందుకు వచ్చి విగ్రహము నెలకొల్పడం అభినందనీయమన్నారు. చట్టాలు ఎవరికి చుట్టాలు కావని, ప్రొఫెసర్ జయశంకర్ విగ్ర ఏర్పాటులో చట్టాలు అతిక్రమించినట్లు అధికారులకు కనిపించడం దురదృష్టకరమన్నారు. అధికారులు ఎవరి పనులు వాళ్ళు చేసుకోవాలి కానీ విగ్రహ నిర్మాణ విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదన్నారు. చట్టాన్ని అతిక్రమించి విగ్రహా ఏర్పాట్లు జరుపుతున్నారని అధికారులు అడ్డుకున్నారని కానీ ఈ ప్రాంతంలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటులోనే ఫిర్యాదులు చేయడము మంచిది కాదన్నారు. రెండు మూడు రోజులు సమయం ఇవ్వాలని అధికారులకు విన్నవించిన వినకుండా పనులను అడ్డుకొని పిల్లర్ ను తొలగించడం బాధాకరమన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఏ కులానికి చెందిన వ్యక్తి కాదని ఆయనది తెలంగాణ కులమన్నారు. జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ దృఢ సంకల్పంతో ఉండి సానుకూలంగా స్పందించి ముందుగా అనుకున్న విధంగానే జయశంకర్ విగ్రహ ఏర్పాటు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఆమోదమైన స్థలంలోనే విగ్రహ ఏర్పాట్లు జరుగుతుందన్నారు. విగ్రహ నిర్మాణానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి తన వంతు సహకారము అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కేకే ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద, పట్టణ అధ్యక్షులు పాపా గారి రాజు గౌడ్, బీసీ సంఘ సంక్షేమ రాష్ట్ర నాయకులు పర్ష హనుమాన్లు లతోపాటు కాంగ్రెస్ నాయకులు, మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాల జాతర

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని రేపాక గ్రామములో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ముత్యాల పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గ్రామములోని పుర వీధుల గుండా డప్పు చప్పుళ్ళతో బోనాలను మహిళలు నెత్తిన పెట్టుకొని పోచమ్మ ఆలయం వరకు చేరుకుని తల్లికి ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పించారు.ఆ వరుణ దేవుడు కరుణించి వర్షాలు భారీగా కురవాలని వేడుకున్నారు.అందరిని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆ పోచమ్మ తల్లి చూడాలనే యాదవ సంఘం తరఫున బోనాలను సమర్పించామని కులస్థులు అన్నారు.ఈ కార్యక్రమం లో యాదవ సంఘం సభ్యులు తోడేటి కనుకయ్య,దుగ్యాని మహేందర్,సీత మల్లయ్య,కొడిసెల చంద్రయ్యా,దుగ్యాని కుంటయ్య,దుగ్యాని రాములు తదితరులు పాల్గొన్నారు.



# జోష్ నింపిన జగిత్యాల అల్ఫోర్స్ జోష్ సాంస్కృతిక వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:










విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు విద్యా చానా అవసరమని తద్వారా వారికి సమాజంలో సంపూర్ణ అవగాహన వస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో "జోష్" పేరుతో నిర్వహింపబడిన జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల సాంస్కృతిక వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు ప్రారంభానికి ముందు వారు ప్రాంగ ణంలో ఏర్పాటు చేసినటువంటి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక స్పృహతో పాటు పలు కళల పట్ల అవగాహన కల్పించాలని మరియు కలల వైభవాన్ని విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయడం ద్వారా వారికి అందులో పాల్గొనడానికి ఆసక్తి వస్తుందని చెప్పారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కనీస అవగాహన ఉండడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం ప్రదర్శించి పాల్గొని ఉపశమనం పొందాలని వారు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొ నడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను సైతం పరి రక్షించిన వారవుతా మని వారు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అల్ఫోర్స్ విద్యాసంస్థ లకే సాధ్యమవు తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. 1991 లో ప్రారంభమైన అల్ఫోర్స్ విద్యాసంస్థలు నేటికీ తరగని ఉత్సాహంతో విద్యార్థులకు రెట్టింపైన నాణ్యతతో విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసిందని తెలియజేశారు. ..ఇటీవల కాలంలో పలు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటీలలో, ఎన్ఐటీలలో ఐఐఐటీలలో, ఎయిమ్స్ లో సీట్లు సాధించిన విద్యా ర్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపచేసాయి. అదే విధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సైతం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యా పకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించాలి

**కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లు రద్దు చేయాలి**

**ప్రజాసమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలి**

**ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రాష్ట్రంలో ఇక జర్నలిస్టుల సమస్యలపై ఇక పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ పిలుపునిచ్చారు. సాయిరాం గార్డెన్ లో ఆదివారం ఐజెయు అనుబంధ తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(టిడబ్ల్యూజెయు) పెద్దపల్లి జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి స్థలాల సమస్య పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం దీనిపై ప్రత్యేక జీవో తీయాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ కార్డులపై నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ప్రజా సమస్యలపై పాత్రికేయులు దృష్టి సారించాలని అన్నారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ఇంటి స్థలాల కోసం కార్యాచరణ కోసం ఎమ్మెల్యేలకు, కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయాలని, ప్రభుత్వ అక్రిడేషన్ కార్డుల మంజూరు కు జీవో వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం టోల్ గేట్ వద్ద ఉచిత వాహన పాస్ ను కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు జర్నలిస్ట్ లకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల పై రాయితీ అయ్యేలా జీవో విడుదల చేయాలనీ, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, ప్రెస్ క్లబ్ లు లేని చోట ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యూనియన్ భవన నిర్మాణానికి స్థల సేకరణ కు వినతి పత్రాలు అందించాలని, తదితర డిమాండ్ల పరిష్కారం పై తీర్మానం చేయడం జరిగింది. అనంతరం రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా సమావేశం విజయవంతం చేసినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్, టిడబ్ల్యూజెయు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మల్లావజ్జుల వంశీవిద్యానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్, రాష్ట్ర మఫ్సిల్ సభ్యులు సామల హరికృష్ణ, రాష్ట్ర సభ్యులు టికె.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్, కోశాధికారి తగరం రాజు లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పొన్నం శ్రీనివాస్, జిల్లా సహాయకార్యదర్శిలు జ్యోతుల ప్రవీణ్, జబ్బార్ ఖాన్, ఈసి మెంబర్లు చింతం కిరణ్ కుమార్, గాదె బాలు, గసిగంటి రవీందర్, మల్యాల రమేష్, పాత్రికేయులు పివీరావు, బండ సాయి శంకర్, కాపర్తి వెంకటేష్, చిలుక సురేష్, పోలు మధు, సూత్రం శ్రీధర్, నల్లూరి లింగయ్య, మల్యాల రమేష్, ఉట్ల తిరుపతి రెడ్డి, ఏకు రవీందర్, దాసరి భరత్, సిద్ధం ప్రదీప్, గాజు తదితరులున్నారు.

# మూడవ డివిజన్‌లో ఘనంగా బోనాలు

◆ **మడిపల్లి మల్లేషను**

**సన్మానించిన స్థానికులు**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ పాత మూడోవ డివిజన్ పరిధి లోని మేడిపెల్లి గ్రామంలో రజక సంఘం అధ్యక్షులు పోసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం మడేలయ్య, పోచమ్మ బోనాలతో రజక కుటుంబ సభ్యులు బోనాలు ఎత్తుకొని ,డప్పు సప్పులతో, ఆనంద ఉత్సవాల మధ్యన మొక్కులు అప్పగించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగా ఏర్పడిన ఒకటోవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న పురాతనమైన దేవతలను ఈతరానికి పరిచయం చేస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుని బోనాలతో తరలివచ్చిన ప్రతి ఒక్క నా కుటుంబ సభ్యులు రజక సోదరి సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ,కొత్తగా ఏర్పడిన ఒకటోవ డివిజన్ మేడిపెల్లినీ ఏం ఎల్ ఏ సహ కారంతో అభివృద్ధిలో నంబర్ దీవెనలు ఉండాలని అందరూ కూడా ఆయురారోగ్యాలతో ....సుఖ సంతోషలతో ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, నస్పూరి శ్రీనివాస్, మెరుగు అభిషేక్ తో పాటు యువకులు రజక కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాల విద్యాశాఖ ఫోరమ్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**జిల్లా అధ్యక్షునిగా సుగుణాకర్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో పాఠశాల విద్యాశాఖ ఫోరమ్ నాన్ గేజిటెడ్ ఉద్యోగుల జగిత్యాల జిల్లాకార్యవర్గం ఎన్నిక శనివారం నిర్వహించడం జరిగినది. ఎన్నికల్లో ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేందర్ రెడ్డి మరియు జిల్లా విద్య శాఖధికారి కె.రాము హాజరైనారు. ఎన్నికల అధికారిగా పాఠశాల విద్యాశాఖ ఫోరమ్ రాష్ట్ర కోశాధికారి పవన్ బాబు, కార్యదర్శి ఫక్రుద్దీన్ అహ్మద్ లు వ్యవహరించడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఉద్యోగుల సమస్యలన్నీ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుసేని ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు టీఎన్జీవో సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ నూతన జిల్లా అధ్యక్షులు గా సుగుణాకర్, కార్యదర్శి గా చంద్రశేఖర్, కోశాధికారి గా మల్లేశం, ఉపాధ్యక్షులు గా వంశీకృష్ణ, విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ గా రుక్మిణి, పబ్లిసిటీ సెక్రటరీ గా సందీప్, ఆర్గనైజంగ్ సెక్రటరీ అనిఫ్ అలీ, కార్యవర్గ సభ్యులు గా సింధూజ, సుజాత, ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కోశాధికారి సాహెద్ బాబు, పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు ఆనంద రావు, అమర్నాథ్ రెడ్డి, విద్యాశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి 315వ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త



ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన ఐఎన్ టియుసి 315వ వర్కింగ్ కమిటీ సమా వేశంలో యూనియన్ జాతీయ కార్యదర్శి బి. జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా దేశవ్యాప్తంగా కార్మి కులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లా డారు. ఒకవైపు కార్మిక సంక్షేమంపై వాగ్దానాలు చేస్తూనే, మరోవైపు కార్మిక హక్కులను కాలరాసే విధంగా ప్రైవేటీ కరణ, కాంట్రాక్టరైజేషన్ వంటి వ్యతిరేక విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని, కార్మిక చట్టాల్లో జరిగిన మార్పులు, సంక్షేమాన్ని, కార్మికుల హక్కుల క్షీణతకు దారితీస్తున్నాయని, అందుకే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# అల్ఫోర్స్‌లో సంస్కృతి వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:




సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని,వారికి తరగతి గదిలో ఎదురయ్యే ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో "సంస్కృతి" పేరుతో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలల వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు..విద్యార్థులకు చదువుతోపాటు వినోదం చాలా అవసరమని వినోదాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు విజయాల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కనీస అవగాహన ఉండడమే కాకుండా వాటిలో పాల్గొనేందుకు ఉత్సాహం ప్రదర్శించి పాల్గొని ఉపశమనం పొందాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సంస్కృతి సాంప్రదాయాలను సైతం పరిరక్షి ంచిన వారవుతామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అల్ఫోర్స్ విద్యాసంస్థలకే సాధ్యమవుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. 1991 లో ప్రారంభమైన అల్ఫోర్స్ విద్యాసంస్థలు నేటికీ తరగని ఉత్సాహంతో విద్యార్థులకు రెట్టింపైన నాణ్యతతో విద్యను అందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసిందని తెలియజేశారు.ఇటీవల కాలంలో పలు ప్రతిష్టాత్మక విద్యా సంస్థలైన ఐఐటీలలో, ఎన్ఐటీలలో ఐఐఐటీలలో, ఎయిమ్స్ లో సీట్లు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానం చేశారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అదే విధంగా వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సైతం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్వీలో ఘనంగా బోనాల జాతర

## పాల్గొన్న ఎంఈఓ మధుసూదనాచారి

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని గంగిపల్లి గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యాలయంలో బోనాల జాతర పండుగ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థి, విద్యార్థినులు అమ్మవారి కి నైవేద్యం చేపట్టి, పోతరాజుల వేషధారణతో పాఠశాల నుండి ర్యాలీగా నృత్యాలు చేపడుతూ బోనాలతో బయలుదేరి గ్రామంలోని పోచమ్మ దేవాలయం వద్దకు చేరుకొని బోనాలు, సమర్పించారు. విద్యార్థులు చేపట్టిన అమ్మవారి, పోతరాజుల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో మండల విద్యాధికారి మధుసూదనాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో ప్రతి యేటా రాష్ట్రంలో హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలలో అత్యంత వైభవంగా బోనాల పండుగ ను ప్రభుత్వం అధి




కారికంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ సంప్రదాయ బద్ధంగా విద్యాసంస్థల్లో బోనాల పండుగ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని, మహంకాళి బోనాల జాతర పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నందగిరి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎసిపి మాధవిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ నగరంలోనీ ఎసిపి మాధవిని నివాసానికి వెళ్ళి మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు.ఇటీవల ఎసిపి మాధవి భర్త కరీంనగర్ పిటిసి ప్రిన్సిపల్, డీఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి చెందారు. మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని మంత్రి తెలియజేశారు .మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఉన్నారు.

# జైలు సిబ్బంది ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ ప్రభుత్వ భూముల్లో చల్లిన జైలు సిబ్బంది

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



తెలంగాణ జైళ్ల శాఖ డి జి డాక్టర్ సౌమ్య మిశ్ర ఉత్తర్వుల మేరకు సేవ్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని వివిధ తెలంగాణ జైళ్ళ లలో లక్ష విత్తన బంతులను ఖైదీల చేత తయారుచేయించి సిద్ధం చేశారు.. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా జైల్లో వేప, చింత, కానుగ మరియు అల్లనేరడి మొదలగు రకాల విత్తనాలతో 15 వేల సీడ్ బాల్స్ ఖైదీల చేత తయారు చేయడం జరిగినది. ఆదివారం ఉదయం కొత్తపెల్లి మండలం మల్కాపూర్, కమాన్ పూర్ ఏరియాలో ప్రభుత్వ భూముల యందు 4000 వేల సీడ్ బాల్స్ ని పర్యవేక్షణ అధికారి ఆధ్వర్యంలో చల్లడం జరిగినది.ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి జి. విజయ దేని,జైలర్ శ్రీనివాస్, డిప్యూటీ జైలర్ అజయ్ చారి , సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## హీరోయిన్ కావ్య కళ్యాణ్ రామ్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలో ఆదివారం బలగం సినిమా హీరోయిన్ కావ్య కళ్యాణ్ రామ్ జన్మదిన వేడుకలను ఆమె ఫ్యాన్స్ అధ్యక్షుడు నాగరాజు( చెర్రీ) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేపట్టి వేడుకలను ఘనంగా ఆదివారం నిర్వహించారు. కావ్య కళ్యాణ్ రామ్ జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో విద్యార్థులకు ఉ చితంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అలాగే విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. బలగం, మసుద, ఉస్తాద్ వంటి సినిమాలలో కావ్య కళ్యాణ్ రామ్ నటన లక్షలాదిమంది ప్రజలను ఆకట్టుకుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సినిమాలలో నటించి ప్రజల మనసులో నిలవాలని, ఆమె ఆయు ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షి ం చారు.ఈ కార్యక్రమంలో అభిమానులు సన్నీ, వెంకటేష్, నరసింహ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

తిమ్మాపూర్:ప్రభాత వార్త:



మండలం కేంద్రంలో పెరిక(పురగిరి క్షత్రియ) సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనంతో డప్పు చప్పుళ్ళ మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. గ్రామదేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.ఆషాడ మాసంలో ఏటా పోచమ్మ బోనాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో విలసిల్లాలని గ్రామ దేవతను మొక్కుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పోతరాజు దేవేందర్, మాదన రాజేందర్,దుండే వీరశేఖర్,చింతం రాజు, దుండే శ్రీను,మీస విజయ్, రాజు ,చింతం అనుషివ, మాదన శ్రీను,మాదన వీరయ్య,మీస శ్రీను,దుండే సతీష్, మొగిలి, రాజయ్య, లక్ష్మయ్య, శ్రీనివాస్, ఆనంద్, కొమురెల్లి, మీస అపర్ణ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఉప్పొంగుతున్న మూలవాగు

## ▣ మామిడిపల్లి..నిజాంబాద్ రాకపోకలు బంద్

ప్రభాతవార్త కోనరావుపేట

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మూల వాగు ఉప్పొంగుతుంది. మూల వాగు ఉప్పొంగుతుంది న మామిడిపల్లి నిజామాబాద్ ప్రధాన రహదారి రాకపోకలు బంద్ కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి ప్రాజెక్టు నుండి మూలవాగు ఉప్పొంగుతుంది నిమ్మ పెల్లి మూల వాగు ఆదివారం సాయంత్రం వరకు మామిడిపల్లి వరకు చేరుకుంది. దీంతో ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మామిడి పేరే నిజాంబాద్ రోడ్డు తెగి రాకపోకలు బంద్ అయినవి గత ప్రభుత్వం నేటి ప్రభుత్వం కూడా మూలవాగుపై బ్రిడ్జిలను మంజూరు చేస్తానని ఎన్నికల ముందు హామీలు ఇచ్చినారు కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు వెంటనే మూలవావులపై బ్రిడ్జిలు వేయించాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు



# ఆర్టిసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించండి.. రాష్ట్ర అధ్యక్షులు రాజయ్య





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఆర్టిసీలో సంవత్సరాల తరబడి వివిధ హోదాలలో ఉద్యోగాలు చేసి రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల చిరుకాల అపరిశకృత సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కాలంటూ రాష్ట్ర ఆర్టిసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బత్తిని రాజయ్య డిమాండ్ చేసారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లో ఆదివారం ఆర్టిసీ విశ్రాంతి ఉద్యోగుల సహాసభ డివిజన్ అధ్యక్షులు ఆర్ చారి అధ్యక్షతన జరుగగా, ముఖ్య అతిథిగా బి రాజయ్య హజరైయ్యారు. ఆర్టిసీ విశ్రాంతి ఉద్యోగుల సమస్యలను ఎండి దృష్టికి తీసుకెళ్లడానికి నివేదికలు రూపొం దించారు. రిటైర్‌మెంట్ అయిన కార్మికుల బెనిఫిట్స్ 2017 ఏరియర్స్, హయ్యర్ పెన్షన్ డబ్బులు కట్టిన వారికి అందరికి పెన్షన్ డబ్బులు చెల్లించాలని సమావేశంలో చర్చించారు. పిఎఫ్ కమీషనర్ దృష్టికి కార్మికుల సమస్య లను వెల్లడించాలని సమావేశంలో తీర్మానించారు. రిటైర్‌మెంటన కార్మికు లకు అందవల్సిన అన్ని బెనిఫిట్స్‌ను ప్రభుత్వం కార్పోరేషన్ చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశంలో తీర్మా నించారు. అపరిశకృత సమస్యల పరిష్కారానికి పిఎఫ్ బర్కత్‌పూరా కార్యా లయం, ఎండి ఆఫీస్ బస్ భవన్‌ను రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్‌మెంట్ కార్మికులు ధర్నా నిర్వహించాలని, ముట్టడి చేయాలని సమావేశం తీర్మానించింది. విశ్రాంతి అయిన ఉద్యోగుల శేష జీవితం కష్టసుఖాలలో ఆదుకోవల్సిన అధికారులు ఎలాంటి బెనిఫిట్స్ అందించకుండా కార్మికులను కష్టాల పాలు చేస్తున్నారని రాజయ్య ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నేత వేల్పుల రత్నం, రాష్ట్ర కార్యదర్శి పంజాల వెంకటయ్య, రాష్ట్ర నాయకులు నాగరాజు, కె నారయణలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నూతన విశ్రాంతి ఉద్యోగుల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..

హుజురాబాద్‌లో ఆదివారం జరిగిన ఆర్టిసీ రిటైర్‌మెంట్ ఉద్యోగుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తిని రాజయ్య సమక్షంలో హుజురాబాద్ డివిజన్ రిటైర్డ్ ఉద్యోగుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంఘం గౌరవ అధ్యక్షునిగా ఓడితల ప్రణవ్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేల్పుల ప్రభాకర్, అధ్యక్షులు మార్త రవీందర్, ఉపాధ్యక్షులుగా ఈవిఆర్ నర్సయ్య, వివిఆర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పేరాల లక్ష్మణ్‌రావు, సహాయ కార్యదర్శిగా గోలి ఉపేందర్, పోరెడ్డి సమ్మిరెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ ఆగయ్య, బి మల్లయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి రాజమౌళి, ప్రచార కార్యదర్శిగా యం రాజమౌళి, కోశాధికారిగా బాబురెడ్డిలతో పాటు పలువురు పాలకవర్గ సభ్యులను ఈ కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వేల్పుల ప్రభాకర్ తెలిపారు.

# ఆవోపా ఆధ్వర్యంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మెరిట్ అవార్డులు ప్రధానం



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట ఆవోపా (ఆర్యవైశ్య అఫీషిల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) వారి ఆధ్వర్యంలో విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేశారు. ఆదివారం ఆకినపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక గీతా మందిర్ లో మెరిట్ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పదవ తరగతి, ఇంటర్, ఇంజనీరింగ్, మెడికల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ జోనల్ జనరల్ సెక్రెటరి అయిత ఈశ్వర్ ప్రసాద్, ఈ కార్యక్రమ ప్రధాన వక్త అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వంగల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా గెజిటెడ్ హెడ్ మాస్టర్ల ప్రెసిడెంట్ సుదర్శన్, జోనల్ నాయకులు బచ్చు రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రధాన కార్యదర్శి కొండ్లె నగేష్, ఆర్థిక కార్యదర్శి మంచాల రాంబాబు, సీనియర్ సభ్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, రావికంటి సురేందర్, బాదం రమేష్ బాబు, బచ్చు శివకుమార్, హుజురాబాద్ ఆవోపా అధ్యక్షులు ఈశ్వరయ్య, కార్యవర్గ సభ్యులు రావికంటి పవన్ కుమార్, తాడిశెట్టి సురేష్, వ్యాంసాని రమేష్, మాదూరి జగదీశ్వర్, తంగేళ్లపెల్లి రాజ భాస్కర్, యాద శ్రీనివాస్, పుల్లూరి చంద్రశేఖర్, గోలి సాంబశివుడు, చెట్ల చంద్రమౌళి, జిల్లా బాధ్యులు అయిత సుధాకర్, దేవునూరి సాంబయ్య, మీడియా కన్వీనర్ భూపతి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ఆదివారం జన వికాస ఆధ్వర్యంలో జమ్మికుంట కార్తికేయ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ముక్క శరత్ బాబు, డాక్టర్ ముక్క మౌనిక నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని, ప్రాణాంతక వ్యాధులు విపరీతంగా పెరుగుతున్న ఈ తరుణంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని, క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే నివారణ చేయవచ్చునని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ చైతన్యవంతమైన మహిళ తలుచుకుంటే ఆహారమే ఔషధమని, వంటిల్లే వైద్యాలయం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బాలవికాస సంస్థ కో ఆర్డినేటర్లు స్వాతి, ఆసియా, శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ సాంబయ్య, శ్రీనాథ్, అలేఖ్య, శృతి, మాచనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొజ్జం కల్పన తిరుపతి రెడ్డి, బొలవెన ఎర్రయ్య, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెల 25న హైదరాబాద్ లో జరిగే ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేయాలి

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** ఈనెల 25న హైదరాబాద్ లోని గన్ పార్క్ లో నిర్వహించే ఉద్యమ కారుల సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కేటి సంజీవ రెడ్డి అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట, ఇల్లందకుంట మండల కమిటిని ప్రకటించారు. ఈ సందర్భంగా నియామాకపు ఉత్తర్వులు అంద జేశారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నకీర్త రాజు ను, జమ్మికుంట మండల ఉపాధ్యక్షునిగా పేరవేని రమేష్, ఇల్లందకుంట మండల సహాయ కార్యదర్శిగా గుడికందుల రాజయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరే రమేష్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కార్యదర్శి పాకాల మల్లారెడ్డి, గురుకుంట్ల రాజీరు, ముత్యాల రమేష్, పెరవేన కుమార్ యాదవ్, మిల్కూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశాడంలో ప్రకృతి వైద్యం గా గోరింటాకు

**హుజూర్‌నగర్ రూరల్, జూలై 20, ప్రభాతవార్త**

మహిళలకు ప్రకృతి వైద్యంలా గోరింటాకు పనిచేస్తుందని హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ముఖ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో మహిళలు ఆషాడ మాసం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# హుజూరాబాద్ వార్త



## నేడు హుజురాబాద్‌లో జాబ్ మేళా

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ఈనెల 21వ తేది సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన యువతి, యువకులు హాజరై ఉద్యోగ అవకాశాలు పొందాలని అన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, 70 కంపెనీలు హాజరవుతాయని, 3000 మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు.

## జిల్లా అభివృద్ధికి ముద్దసాని చేసిన సేవలు మరువలేనివి

-- పొలాడి రామారావు



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** రాజకీయాలకు కొత్త ఒరవడి నేర్పి, ప్రజా జీవితంలో డైనమిక్ గా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా టైగర్ గా పేరొందిన మాజీ మంత్రి, స్వర్గీయ ముద్దసాని దామోదర్ రెడ్డి అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని రైతు, ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ముద్దసాని 69వ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల చూసుకుంటూ, అర్ధరాత్రి వరకు రైతులతో, సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కారానికి అవిశ్రాంతంగా కృషి చేసిన అరుదైన వ్యక్తి దామోదర్ రెడ్డి అన్నారు. కమలాపూర్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున శాసన సభ్యుడిగా నాలుగు సార్లు వరుసగా గెలుపొంది దామోదర్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. మంత్రిగా జిల్లా అభివృద్ధి, టిడిపి జిల్లా అధ్యక్షుడిగా పార్టీ అభివృద్ధి చేసి నాయకులకు ముద్దసాని స్ఫూర్తిగా నిలిచాడని అన్నారు. సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించిన గొప్ప వ్యక్తి అని, ఈనాటి నాయకులు ముద్దసాని ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన యువకుడు

-- ప్రాణాలు కాపాడిన పోలీసులు



**వీణవంక, ప్రభాత వార్త:** ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం కు ప్రయత్నించగా పోలీసులు కాపాడిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన కన్నూరు అన్వేష్ ను ఆదివారం తన తండ్రి ఏమి పని చేయడం లేదని మందలించడంతో మనస్థాపానికి గురై గ్రామం నుండి కరీంనగర్ కు వెళ్ళి నేను ఆత్మహత్య చేసుకుంటానని అతను సమాచారం ఇవ్వడంతో అతడు ఆ వెంటనే తల్లిదండ్రులకు తెలుపడంతో వారు వెంటనే ఫోన్ ద్వారా పోలీసులకి సమాచారం ఇవ్వడంతో, వెంటనే వీణవంక బ్లూ కోట్ టీం వినీత్ రంగంలోకి దిగి ఫోన్ ను ట్రేస్ ఉన్న స్థలాన్ని గుర్తించి, అతన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి, అతనితో తల్లిదండ్రులకు ఎస్ఐ ఆవుల తిరుపతి కౌన్సిలింగ్ ఇచ్చారు. కుమారున్ని రక్షించిన పోలీసులకు అన్వేష్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పాలనలో ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదు

◆85 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణాలు

◆పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త

10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్లు, ఇవ్వలేదని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని గర్రెపల్లి గ్రామంలో 85 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ గృహాలకు భూమి పూజలు చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పట్టా పత్రాలను అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను మహారాణులుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గర్రెపల్లిని 10 కోట్లతో అభివృద్ధి చేస్తానని, గర్రెపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి, గర్రెపల్లి నుండి గొల్లపల్లి, సాంబయ్యపల్లి వరకు వంతనపై బ్రిడ్జి నిర్మిస్తానని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, మినుపల ప్రకాష్ రావు, కల్లేపల్లి జానీ, దానాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, పన్నాల రాములు, బండారి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# పెద్దంపేటలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త



అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామంలో శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి వికాస తరంగిని ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ వారి పర్యవేక్షణలో ఉచిత మహిళా ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం సిఐ ప్రవీణ్, కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ హాజరై జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ లాంటి మహమ్మారిని ఇలాంటి పరీక్షలతో ముందస్తుగానే కనిపెట్టి ట్రీట్మెంట్ చేయించుకొని జీవన్మశైలిని మార్చుకొని అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్య వికాస్ సేవకురాలు పద్మ, లక్ష్మి శ్రీ, ప్రసన్నలక్ష్మి శ్రీ, మధుమిత, ఎన్టీపీసీ వికాస తరంగిణి టీం లీడర్, దీపిక సభ్యురాలు మాధవి, కవిత, లక్ష్మీ శ్రీ, సుకన్య, శారద, మాధవి, రమ, అంజలి, ప్రేమలత, పెద్దంపేట మాజీ సర్పంచ్ ఆముల శ్రీనివాస్, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు నాడెం అంజయ్య, బోయపోతు మల్లేష్, పుర గట్టయ్య, కొలిపాక దామోదర్ రెడ్డి, బొంగాని సాగర్ గౌడ్, ఊరేటి మహేష్, పైడిపల్లి ప్రసాద్, మెరుగు వెంకటేష్ గౌడ్, పెండ్యాల వెంకటేష్, కొట్టూరి రామచంద్ర, బోయబోతు మహేష్, బోయపోతు సాగర్, ఎండి.ఇమామ్ తదితరులున్నారు.

## పెద్దపల్లిలో జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ నగర్‌లో గల గాయత్రి విద్యానికేతన్‌లో ఆదివారం ఇంటర్నేషనల్ చెస్ డేని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య, నూగురి మహేందర్ ఆధ్వర్యంలో నూగురి నింబయ్య స్మారక పెద్దపల్లి జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్‌ను ఆదివారం నిర్వహించారు. ముందుగా నూగురి నింబయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ టోర్నమెంట్‌లో సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్షులు గద్దాల శ్రీనివాస్ మాట్లాడారు. సుమారు 100 మంది క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. గతంలో హామీ ఇచ్చిన మేరకు సుమారు 300 మంది చదరంగ క్రీడాకారులను తయారు చేయాలని జిల్లా చదరంగ సమాఖ్య కృషి చేస్తుందని అన్నారు. చెస్ టోర్నమెంట్‌కు స్పాన్సర్ నూగురి మహేందర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చెస్ టోర్నమెంట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి 1500 రూపాయల నుండి 8వ బహుమతి 200 రూపాయల వరకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చదరంగ సమాఖ్య కార్యదర్శి ఎం.భాను విజయానంద్, ఉమా మహేశ్వర్ తదితరులున్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డ్ అందుతుంది

ములకలపల్లి, జులై 19 ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు అందుతుందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు.శనివారం మండల కేంద్రంలో తహశీల్దార్ గన్యా అధ్యక్షతన నిర్వహించిన నూతన రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తుందని అన్నారు

## పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితునికి అప్పగించిన పోలీసులు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి స్టేషన్ పరిధిలో వడ్కాపూర్ గ్రామానికి చెందిన మొదుంపల్లి స్వామి అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోవడం తో జూలపల్లి పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి ఆదివారం రోజున జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్ ని అందజేశారు.ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశాని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించినైనది.

## మల్కాపూర్‌లో ఘనంగా బోనాలు

గోదావరిఖని, ప్రభాతవార్త



ఆషాడ మాసం సందర్భంగా మల్కాపూర్ గ్రామంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకల్లో సాయిరాం కాలనీ, రామయ్యపల్లి, శ్రీనగర్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోనాలు నెత్తిన బెట్టుకొని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

◉ బోనమెత్తిన గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య

సుల్తానాబాద్ ప్రభాతవార్త



తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతో షాలతో ఉండాలని పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆషాడపు ఎల్లమ్మ, పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వ హించారు. గౌడ మహిళ లందరూ భక్తి శ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి, పోచమ్మ తల్కులకి బోనం మెత్తుకొని బైండ్లవారి విన్యాసాలు డప్పుచప్పులతో పురవీధుల్లో తిరుగుతూ పోచమ్మ వద్దకు చేరుకొని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తల్లుల దీవనలతో గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో,పాడి పంటలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మంద శ్రీనివాస్, పొన్నం తిరుపతి, మంద రమేష్, కొయ్యడ శ్రీనివాస్, కేక్కర్ల శ్రీనివాస్, కర్ణాకర్ , కొయ్యడ రమేష్, బత్తిని కృష్ణ , ఆనపురం శ్రీనివాస్, కొయ్యడ అజయ్, పొన్నం శ్రీనివాస్, గౌడ సంఘ శ్రేణులు, యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

సుల్తానాబాద్ ప్రభాతవార్త



సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986..87 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉల్లాసంగా సాగింది. 38 ఏళ్ల అనంతరం ఆదివారం మండలంలోని నర్సయ్యపల్లి విజయ గార్డెన్ లో విద్యార్థుల కలయిక లో ఒకరి కొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కీర్తిశేషులైన గురువులను, తోటి విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ పదవ తరగతి లో క్లాస్ రూమ్ లో చేసిన చిలిపి చేష్టలను, తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరీ మహేందర్ , మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆకుల నర్సయ్య లు మాట్లాడుతూ తమ రాజకీయ ఎదుగుదలకు గురువైన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు ను స్మరించుకున్నారు. అనంతరం ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి జ్ఞాపిక బహూకరించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళన కమిటీ అధ్యక్షుడు సాదుల కరుణాకర్, ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్ర ప్రసాద్ లతో పాటు బండారి శ్రీనివాస్, దూడం ఆంజనేయులు, దూడం సురేష్, కుర్మ రమేష్ బాబు, పెండోట సత్యం, శ్రీనివాసరావు, కామని వెంకటేశ్వర్లు, కట్కూరి మురళి, ఇప్పకాయల భూమయ్య, కటుకూరి అంజయ్య, లక్ష్మీ శ్రీ నారాయణ, సదానందం, రంగయ్య స్వామి , వసీముద్దీన్ పద్మలత లతో పాటు పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకుపల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెదురుగట్ట గ్రామంలో గ్రామ ఇంచార్జి కొట్టె అశోక్ గ్రామశాఖ అధ్యక్షులు మారం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, ఎమ్మెల్యే నిధులతో నిర్మిస్తున్న 5 లక్షల రూపాయల డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధిని వేగవంతం చేస్తున్నా మన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు తనదైన శైలిలో సుపరిపాలన అందిస్తున్నారని, వారి సహకారంతో వెదురుగట్ట గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్ చిలుక సంజీవ్, అడ్డగుంట శంకరయ్య,



చిలుక చంద్రయ్య, నల్లాల సాంబయ్య, గొల్లపల్లి స్రవంతి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,ముద్దసాని రంగన్న, మునిగాల చందు, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, అనుమల్ల సత్యం, గాజంగి రాములు, చుప్ప శ్రీనివాస్, పెరుమాండ్ల రవి, పత్తిపాక నరేశ్, ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, కళ్యాణపు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, కొలపురి శ్రీకాంత్, కొట్టె చందు, అనంతుల శంకర్, దాసరి కొమురయ్య, భూక్యరి లచ్చయ్య, అమెరిశెట్టి రామయ్య, మారం రవి, పంబాల రవి, ఆకుల లింగయ్య, అడ్డగుంట రాజయ్య, నర్సింగోజు ఉపేందర్, గొల్లపల్లి శంకరయ్య, గర్వకుర్తి శంకరయ్య, తొడుపునూరి శ్రీనివాస్, చిలుక బాలయ్య, తమ్మనవేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పాటుపడాలి

మల్యాల, ప్రభాతవార్త



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంక మోగించేందుకు కార్యకర్తలు పాటుపడాలని మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షులు బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ కోరారు, ఆదివారం మల్యాల మండలం రాంపూర్, ఓబులాపూర్ గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, కాంగ్రెస్ సత్తా చూపాలని అన్నారు, సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ విజయానికి పాటుపడాలన్నారు, కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, పార్టీ మాజీ అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరం తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ తిరుపతిరెడ్డి, నాయకులు వీరభత్తిని ప్రతాప్ ,స్వామి రెడ్డి, నరసింహరెడ్డి మల్లేశం గౌడ్ తిరుపతి, బండి రవి గౌడ్, రాజిరెడ్డి, కిషన్ రెడ్డి పాల్గొన్నారు

# స్వయంకృషి భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మిక సంఘం కొత్త కమిటి ఎన్నిక

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని స్వయంకృషి భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మిక సంఘం కొత్త కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియకు భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం కమలాపూర్ మండల అధ్యక్షుడు పుల్ల శ్రీనివాస్ నేతృత్వం వహించారు. ఈ ఎన్నికలో స్వయంకృషి భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా జన్ను రమేష్ ఎన్నికయ్యారు. పుల్ల శ్రీనివాస్, శనిగరపు ఆనందంను గౌరవ అధ్యక్షులుగా నియమించారు. శనిగరపు రాజేందర్, మాట్ల రాజు ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా మాట్ల సాగర్, కోశాధికారిగా పుల్ల పున్నం చందర్, కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా పుల్ల అశోక్, శనిగరపు మహేందర్, కొయ్యడ రాములు, తులసి ప్రకాష్, శనిగరపు రాజేందర్, మాట్ల కిషోర్, గోల్కొండ సంపత్ లను ఎన్నుకున్నారు.

# ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలి

**ఆంజనేయస్వామి ఆలయంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పూజలు**

**చిట్యాల రూరల్, జూలై 20, ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కన కొలువైన శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ పురోహితుడు వల్లూరి నిఖిల్ శర్మ పూజా కార్య క్రమాలు నిర్వహించి, జగదీశ్ రెడ్డి కుటుంబానికి వేదాశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మాజీ మంత్రికి శాలువా కప్పి సన్మానించారు.

# బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి.

*మఠంపల్లి జూలై 20 ప్రభాతవార్త:*

బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగినప్పుడే ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతారని పలువురు బీసీ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో బీసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా బీసీ సమన్వయ కమిటీని 20 మంది సభ్యులతో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా సామాజి కంగా రాజకీయంగా ఎదిగినప్పుడే బీసీ సామాజిక వర్గాలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు కొద్దిమంది జనాభా ఉన్న అగ్రకుల నాయకులు బీసీలను ఓటు బ్యాంకు గా వాడుకుంటున్నారన్నారు ఇప్పటికైనా బీసి కులాలు ఒకటి కావాలని పిలుపునిచ్చారు ఈ కార్య క్రమంలో కంటూ లక్ష్మయ్య మల్లికంటి కృష్ణ వల్లపు దాసు మహేష్ జాల కిరణ్ కర్నే వెంకటేశ్వర్లు భద్రం రాజు రామారావు వీరబాబు నాగేశ్వరరావు జోష్ శ్రీను వెంకటేశ్వర్లు లక్ష్మణ్ పెద్ద సంఖ్యలో బీసి నాయకులు పాల్గొన్నారు

# టేకుమట్ల బంగారు మైసమ్మ తల్లి దేవాలయానికి వడి బియ్యం కార్యక్రమం

*ప్రభాతవార్త కేతేపల్లి జూలై 20*

ఓం నమశ్శివాయ శ్రీ మాత్రే నమః సహస్రదుర్గ మన అమ్మ మనసారే మనసారా ధర్మో రక్షిత రక్షితః వనిత శక్తి ఈరోజు ఉదయం అలువాల సాంబయ్య ధనమ్మ వారి ఇంటి నుండి ఒడిబియ్యం టేకుమట్ల బంగారు మైసమ్మ తల్లి దేవాలయం కి వడి బియ్యం తీసుకువెళ్లడం జరిగింది. చీర సారె ఒడి బియ్యం పసుపు కుంకుమ అమ్మవారికి సమర్పించడం జరిగింది ముఖ్యఅతిథిగా కనుక దుర్గ గుడి చైర్మన్ బ్రహ్మదేవర పద్మ. అధ్యక్షురాలు రావిరాల కవిత, కార్యదర్శి చల్లరామ, కోశాధికారి మూడుదుద్ల వెంకటలక్ష్మి, మిరియాల రజిత, సూదిని విజయ, బోనాల లక్ష్మి, ఎర్ర రూప్సీ, బొబ్బిలి సరిత, కొండ సుజాత, మిరియాల ప్రభ, కరంకోటి రమ, సూదిని మాలతి, కొండ పద్మ ,పానుగోటి లక్ష్మి ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు తదుపరి తీర్థ ప్రసాదాల స్వీకరించారు.

చొప్పదండి వార్త

# గూడ్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షునిగా దామెర నాగరాజు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామగూడ్స్ డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారుఅధ్యక్షులు గా దామెర నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుగౌరవ అధ్యక్షులు గా బొల్లం సంపత్ వైస్ ప్రెసిడెంట్ గా కాడే శ్రీధర్.కూనఅనీల్ .కోశాధికారిగా చిలుముల మహేష్. కుక్కల రమేష్. సమాచార కార్యదర్శిగా ఉండుంటి అబ్రహం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు

# మల్యాల లో వైభవంగా పెద్దమ్మ బోనాల పండుగ

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ లు పెద్దమ్మ బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లతో నృత్యాలతో మల్యాల ప్రధాన వీధుల నుండి పెద్ద ఎత్తున మహిళలు బోనాలను నెత్తిన పెట్టుకొని తరలివచ్చి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు, అనంతరం పెద్దమ్మ తల్లి ఆలయంలో బోనాలను సమర్పించి భక్తిశ్రద్ధలతో తమ మొక్కులను తీర్చుకున్నారు,

# ఎంపీ నిధులతో బోర్వెల్ ప్రారంబించిన బి జె పి నాయకులు

గంగాధర,ప్రభాత వార్త..



మండల కేంద్రంలోని ఘర్షకుర్తి గ్రామంలో ఆదివారం రోజున గ్రామ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ నిధులతో భక్తుల సౌకర్యార్థం బోర్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, సౌత్ జోన్ ఉపాధ్యక్షుడు కోడిత్యాల సురేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ ఆంజ నేయులు దాసరి, కొలిపాక తిరుపతి,రేణిగుంట శ్రీనివాస్, సుభాష్, వెంకటేష్, పరశురాం, ఆంజనేయులు,రాజు, దాదిమోహన్ ,చిందాం ఆంజ నేయులు, కుంబోజి బాలకృష్ణ,రాజశేఖర్,రామస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

చందుర్తి జులై 20 ప్రభాతవార్త

ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు, ఎన్నారై మోతే రాములు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో ముదిరాజ్ కుల సంఘానికి ప్రభుత్వ భూమి కేటాయించాలని ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు.కులవృత్తి అయిన పండ్ల సేకరణ, వాటిని విక్రయించిజీవనోపాధి సాగిస్తుండే వారిమని ప్రస్తుత కాలంలో అటవీ ప్రాంతంలో అలాంటి పండ్ల చెట్లు లేక కులవృత్తి మర్చిపోవలసి వస్తుందని జీవనోపాధి లేక కొంతమంది రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనిని దృష్టిలో ఉంచుకొని చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అటవీ ప్రాంతంలో ముదిరాజ్ కులస్తులకు పండ్ల తోటలను పెంచుకొని జీవనం చేయడానికి 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు విజ్ఞప్తి చేశారు. ఎన్నో రకాల పండ్లు అటవీ ప్రాంతంలో దొరికేవని వాటిని సేకరించి ముదిరాజులు వివిధ గ్రామాలలో తిరుగుతూ విక్రయించి వచ్చిన డబ్బుతో జీవనం సాగించేవారు అని ప్రస్తుత కాలంలో అటవీ ప్రాంతంలో అలాంటి చెట్లు లేక ఇబ్బందులు పడవలసిన వస్తుందన్నారు, వర్షాకాలంలో సీతాఫలాలు శీతాకాలంలో ఉసిరికాయలు,



ఎండాకాలంలో తునికి పండ్లు,మొర్రిపండ్లు, గర్గాయలు, సేకరణ చేసి విక్రయించి జీవనోపాధి సాగించే వారని మోతె రాములు తెలిపారు, దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింత పంటి రామస్వామి, నాయకులు గొట్టె ప్రభాకర్ పులి సత్యం,చందుర్తి ముదిరాజు సంఘ నాయకులు, పిట్టల బాబు, దేవయ్య,తిరుపతి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## కేజీబీవీ పాఠశాలలో పారిశుద్ధ లోపం... పెరిగిన మొక్కలు

◆ పాఠశాలలో ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్

ప్రభాతవార్త కొనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపిస్తున్నాయి.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ కు ఎలాంటి కంచె వేయకపోవడంతో విద్యార్థులకు ప్రమాదకరంగా ఉంది. కేజీబీవీ పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ ఉన్నప్పటికీ గోడ లోపల పిచ్చి మొక్కలు పెరిగి అడవిని తలపిస్తున్నాయి. వర్షాకాలం విషపురుగులు



వచ్చే ప్రమాదం ఉంది. వేపుగా పిచ్చి మొక్కలు పెరగడంతో దోమలు ఎక్కువ అయి విద్యార్థులు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కంచె ఏర్పాటు చేసి. పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు సమర్పించి, కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దాదాపుగా 20వేల మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

ప్రభాతవార్త కోనరావుపేట

విద్యుత్ షాక్ తో యువరైతు మృతి చెందిన సంఘటన కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన అనుముల మహేందర్ 45 అనే రైతు తన పంట పొలంలో పశువుల మేత కోసం గడ్డి కోయడానికి వెళుతున్నానని భార్య మమతకు చెప్పి వెళ్లాడు. సాయంత్రం వరకు కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఫోన్ చేసిన కలవకపోవడంతో రాత్రి పంట పొలం వద్దకు వెళ్లి చూడగా విద్యుత్ వైర్లు షాక్ తగిలి మృతి చెందినట్లు గుర్తించారు. ఈ విషయమై కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డికి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలను పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య మమత కూతురు కుమారుడు ఉన్నారు

## ఉచిత శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






వాల్మీకి ఆవాసం, సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ ద్వారా మహిళలకు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ జయంతి అన్నారు. వాల్మీకి ఆవాసం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ పొందిన 150 మంది శిక్షార్థులకు ఆదివారం వాల్మీకి ఆవాసంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ జయంతి మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసం ద్వారా ఎంతో మంది నిరుపేద విద్యార్థులు వివిధ హోదాల్లో స్థిరపడడం ఆనందదాయకం అన్నారు. మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణను అందజేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా ఆర్థిక స్వావలంబన కలిగించే దిశగా ఆవాస నిర్వాహకులు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ విభాగ్ సేవ ప్రముఖ్ ఆకు రాజేందర్ మాట్లాడుతూ సేవా భారతి ద్వారా దేశవ్యాప్తంగా 1,70,000 వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనందించేందుకు సేవా భారతి వివిధ రకాల వృత్తి విద్య కోర్సులలో శిక్షణ ఇస్తుందన్నారు. సేవా భారతి నిర్వహించే కార్యక్రమాలకు సమాజంలోని ప్రతి ఒక్కరూ చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్, సేవా భారతి అధ్యక్షులు ఎస్వీ సుబ్రహ్మణ్యం, విభాగ్ సేవ ప్రముఖ ఆకు రాజేందర్, కట్ట చంద్రశేఖర్, తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, రవీందర్ రాజు, ఆవాస కార్యదర్శి మదన్ మోహన్ రావు, ఆవాస కమిటీ సభ్యులు అశోక్ రావు, సంపూర్ణ చారి, హరీష్, మధుకర్, వెంకటేశ్వరరావు,సత్యం జీ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ప్రభుత్వ పాఠశాలలకు సిలిండర్ల పంపిణీ

చందుర్తి జులై 20 ప్రభాతవార్త



చందుర్తి మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు, అన్ని పాఠశాలలో కట్టెలపొయ్యి పైన మధ్యాహ్న భోజన వంటలు చేస్తుండగా ఇబ్బందులను తొలగించేందుకు తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు వంటగ్యాస్ సిలిండర్ల మంజూరు చేసింది, ఇట్టి సిలిండర్లను గ్యాస్ నిర్వాహకులు మార్త సత్తయ్య, మండల విద్యాధికారి వినయ్ కుమార్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సిలిండర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రధానోపాధ్యాయులు ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కనకరాజు

చందుర్తి జులై 20 ప్రభాతవార్త



చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బీమ రాజు కనకరాజు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని శ్రీధర్ బాబు భరోసా ఇచ్చినట్లు కనకరాజు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పార్టీని బలోపేతాన్ని చేస్తామన్నారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని ఎరువుల దుకాణాల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణాల నిర్వహకులు రికార్డ్స్ తప్పనసరిగా మెయింటెన్ చేయాలని, ఎరువుల కృత్రిమ కొరత లేకుండా చూడాలని అన్నారు. రైతులకు ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు తదితరులున్నారు.

## తల్లి నేత్రాలను దానం చేసిన కుటుంబాన్ని అభినందించిన ప్రతినిధులు

....గోదావరిఖని ,ప్రభాతవార్త:

నేత్రదానం గొప్ప పుణ్యకార్యమని సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ క్యాలిటీ జనరల్ మేనేజర్ బైద్య అన్నారు. ఒడిశాలోని నైనీ బ్లాక్ లో ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న సింగరేణి అధికారి బింగి మాధవరావు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి రాజేశం తల్లి లక్ష్మీ ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కార్నియాలను కుటుంబ సభ్యులు దానం చేసి ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖని జవహర్ నగర్ లోని వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత సంస్మరణ సభను నిర్వహించారు. ముందుగా మోనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ క్యాలిటీ జనరల్



మేనేజర్ బైద్య మాట్లాడుతూ... మరణించిన తర్వాత నేత్రదానం చేస్తే, కళ్ళు సజీవంగా ఉంటాయన్నారు. నేత్రదానం చాలా గొప్ప దానమని, అపోహలు వీడి మరణానంతరం అందరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాధవరావు మాట్లాడుతూ... తన తల్లి బ్రతికినన్ని రోజులు సేవా చేసిందని, మరణించిన తర్వాత కూడా ఇద్దరికి చూపును ప్రసాధించడానికి అమ్మ నేత్రాలను దానం చేసే గొప్ప భాగ్యం మాకు కలిగిందని, ఇందుకు మా అన్నయ్య, అక్కయ్య, కుటుంబ సభ్యులు అంగీకారం తెలుపడం, సదాశయ ఫౌండేషన్ మా అమ్మ నేత్రాలను దానం చేసే అవకాశం కల్పించేలా ప్రోత్సహించడం చాలా మంచి విషయమన్నారు. అనంతరం నేత్ర, అవయవ, శరీర దానాలపై సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, టెక్నికల్ సలహాదారులు దీటి వెంకటస్వామి, ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు అవగాహన కల్పించారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించి, సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని బైద్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత కూతురు సరస్వతి, కోడళ్ళు భారతి, శారదతోపాటు మనమండ్లు, మనమరాళ్లు, బంధువులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## మృతుడి కుటుంబానికి చేయూత

మంథని రూరల్ ప్రభాతవార్త



మంథని మండలం బెస్తపల్లి గ్రామస్తులు, శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు, దుబ్బపల్లి, ముంబై నుండి కమిటీ సభ్యులు కలిసి ఆదివారం బెస్తపల్లి గ్రామానికి చెందిన మేడి శ్రీనివాస్ ద్వాదశ దినంలో పాల్గొని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, కార్యక్రమానికి సరిపడా త్రాగునీరు అందజేశారు. సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మేడి శ్రీనివాస్ గంగపుత్ర మరణం బెస్త పల్లి గ్రామానికి తీరని లోటని వారు గుర్తుకు చేసుకున్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## నేతకానిమహర్ కులస్తులకు సముచిత స్థానం కల్పించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో నేతకానిమహర్ కులస్తులకు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్వల్ దుర్గం నగేష్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలబొకే అందజేశారు. అనంతరం సమస్యలపై విన్నవించారు. నేతకానిలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం టిక్కెట్లు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేతకానిమహర్ కులస్తులు 15 లక్షలకు పైగా



ఉన్నారని, నూటికి ఎనబ్బై శాతం ప్రజలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండడంవల్ల ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఇచ్చినట్లు నేతకానిమహర్ కులానికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతకానిమహర్లను నామినేటెడ్ పదవుల్లో తీసుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేతకానిమహర్ కులస్తుల జనాభా నిష్పత్తి ప్రకారం సర్పంచ్ లు, ఎంపీటీసీ, జడ్పిటిసి టికెట్లు కేటాయించాలన్నారు. ప్రతి సంవత్సరం నేతకాని కులస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పొలాల అమావాస్య, సీతంపేట దీపావళి బతుకమ్మ పండుగలకు సెలవు దినాలు ప్రకటించి ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో నేతకానిమహర్ కులస్తులకు సముచిత స్థానం కల్పిస్తానని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఆయన వెంట సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, చందనగిరి శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

## వర్షాలు కురవాలని గ్రామదేవతలకు పూజలు



మంథని రూరల్ ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామంలో ఆదివారం యాదవ మహిళలు వర్షాలు పడాలి మా పంటలు బాగా పండాలి వరుణ దేవుడా కనికరించి వర్షాలు కురవాలనీ గ్రామదేవతలకు పూజలు చేశారు . గ్రామ దేవతలు అయినా బొడ్రాయి ,పెద్ద పోచమ్మ తల్లి, మదన పోచమ్మ తల్లులకు బిందెలతో నీళ్లు ఎత్తుకొని పోయి అమ్మవార్లకు స్నానం పోశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో యాదవ మహిళలు పాల్గొన్నారు

## మార్గదర్శి పాఠశాలలో ఘనంగా బోనాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:..



ఫైవ్ ఇంక్లైన్ ఏరియా లోని మార్గదర్శి ఉన్నత పాఠశాలలో ఆషాడ మాసం బోనాలు ఘనంగా నిర్వహించారు బోనాలు తయారు చేసి అమ్మవారికి సమర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కాకుల రవి ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## ఘనంగా కొండపోచమ్మ తల్లి బోనాలు



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లికి చెందిన కొండపోచమ్మ తల్లి నూతన దేవాలయ పునః నిర్మాణ అనంతరం చేపట్టిన బోనాల కార్యక్రమంలో పెద్దల ప్రత్యేక ఆహ్వానం మేరకు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ శ్రీ కొండ పోచమ్మ తల్లి బోనం ఎత్తుకొని జూలపల్లి గ్రామ సోదర,సోదరీమణులతో కలిసి డప్పు చప్పుల్లతో,ఒగ్గు కళాకారుల నృత్యాలతో,వైభవంగా ఒక పండుగ వాతావరణంలో పోచమ్మ తల్లి గుడి వద్దకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెల్లడం జరిగింది. రఘువీర్ సింగ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, జూలపల్లి గ్రామ ప్రజలతో పాటు,మండల ప్రజలందరూ,సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండడమే కాకుండా జూలపల్లి మండలంలో సకాలంలో వరుణ దేవుని కరుణతో సకాలంలో పంటలకు సరిపడా వర్షాలు కురిసి పాడిపంటలతో చల్లగా ఉండాలని కోరుకోవడం జరిగింది.తదనంతరం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన రఘువీర్ సింగ్ ని గ్రామ కుల సంఘాల పెద్దలు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామ ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి పాత్రికేయునికి ఇళ్ల స్థలాలకు పోరాటం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ముందుంటుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ)నేషనల్ కౌన్సిల్ సభ్యుడు నగునూరి శేఖర్ అన్నారు. సెంటినరీ కాలనీలో జిల్లా కార్యవర్గ మొదటి సమావేశం సమావేశం జిల్లా అధ్యక్షుడు మల్ల వజుల వంశీ అధ్యక్షతన ఆదివారం జరిగింది.జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, అలాగే అర్హత కలిగిన ప్రతీ పాత్రికేయునికి ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తామన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన పాత్రికేయుల సమస్యలు అలానే ఉంటున్నాయని, పరిష్కారం కావడం లేదని, హామీల అమల్లో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై సానుకూల స్పందించిన పరిష్కరించే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. పాత్రికేయులకు టోల్ గేట్ వద్ద వాహనాలకు ఎటువంటి రుసుము లేకుండా పంపించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు 50శాతం రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రతీ అక్రిడేషన్ గల జర్నలిస్టుకు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేసేలా జీవోను తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, బుర్ర సంపత్ గౌడ్, కోల లక్ష్మణ్, జిల్లా కోశాధికారి తగరం రాజు, ఆరెల్లి మల్లేష్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, ముత్యాల నరసయ్య,పతంగుల రవిందర్,పాలకుర్తి విజయకుమార్, జబ్బార్ ఖాన్,ఎండి గౌస్ పాషా,జ్యోతుల ప్రవీణ్, ఆకుల రమేష్,తిరుమల సురేష్,గాదే బాలయ్య,చింతం కిరణ్,మల్యాల రమేష్, పి.వి.రావు,సమ్మయ్య,పోలు మధు,తిరుపతి రెడ్డి,సూత్రం శ్రీధర్,జక్కం సత్యనారాయణ,డబ్బేట శంకర్,బొల్లవరం వాసుదేవరావు,మలేష్ యాదవ్ పాల్గొన్నారు.



## 23న మ్యారేజ్ బ్యూరోల సమావేశాన్ని విజయవంతం చేయండి

మంథని ప్రభాతవార్త 20 :



ఈనెల 23న మ్యారేజ్ బ్యూరోల సమావేశాన్ని విజయవంతం చేయాలని మన తెలంగాణ మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పడితం భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 23న బుధవారం కరీంనగర్ సమీపంలోని ఇరుకుళ్ళ ఎల్లమ్మగుడిలో సర్వసభ్య సమావేశం జరుగుతుందని, సమావేశం అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఆషాడ మాసం సందర్భంగా మ్యారేజ్ బ్యూరోలకు వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలోని మ్యారేజ్ బ్యూరోలు అందరూ ఈ సమావేశంలో పాల్గొనడానికి అర్హులేనని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పురుమల్ల శ్రీనివాస్, న్యాతరి శ్యాంసుందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేత విజయ్ అన్న పాల్గొంటారన్నారు. మ్యారేజ్ బ్యూరోలు అందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

### ◗ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్ అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు మండలంలోని వెంగళపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా గద్దే వద్ద జెండా ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మోసపూరితమైన హామీలపై ప్రజలకు విస్తృతంగా తెలియపరచాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల



అధ్యక్షులు గోస్కుల జెలెందర్, మాజీ అధ్యక్షులు బొల్లం రమేష్, ఫాక్స్ చైర్మన్ గందే మాధవరావు, జిల్లా మాజీ ఆర్ బి ఎస్ సభ్యులు ఓరగంటి అశోక్ రావు, మాజి సర్పంచ్ లు నేరెళ్ల గంగరెడ్డి, అలిశెట్టి రవీందర్, వెంగళాపూర్ మాజి సర్పంచ్ భలబక్తుల కిషన్, మాజి ఉప సర్పంచులు ఎడమల మల్లారెడ్డి, వనపర్తి తిరుపతి, మాజీ ఎంపిటిసిలు గోస్కుల రాజన్న, బీమా సత్తయ్య, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవారి చందు, నాయకులు గోలి గంగారెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, సజ్జనపు కృష్ణమాచారి, రంగు లచ్చగౌడ్, గుర్రం లచ్చన్న, మంత్రి లచ్చయ్య, కొండోజి శ్రీనివాస్ ఏడేల్లి రాజన్న, వనిత, బండి విజయ్ పాల్గొన్నారు.

# దుబాయ్ బ్యాంకులోన్ మోసంలో చిక్కుకున్న గొల్లపల్లి వాసి

### ◆ట్రావెల్ బ్యాన్‌తో ఆందోళన చెందుతున్న బాధితుడు
### ◆ ప్రభుత్వం ఆదుకొని ఇంటికి రప్పించాలని కుటుంబ సభ్యుల వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఉన్న ఊరు కుటుంబాన్ని వదిలి ఉపాధి కోసం దుబాయ్ వెళ్లిన యువకుడి పేరున ఎవరో బ్యాంకు లోన్ తీసుకొని చెల్లించలేక పోవటంతో ట్రావెల్ బ్యాన్‌కు గురైన జగిత్యాల జిల్లా గొల్లపల్లి వాసి. బాధితుడు ప్రభాత˘వార్తతో ఫోన్లో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కడ మల్లేష్ గత మూడు సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం ఇతిహాద్ ఇంటర్నేషనల్ హాస్పిటాలిటీ కంపెనీలో లో క్లీనింగ్ సెక్షన్లో దుబాయ్ వెళ్లాడు. మూడు సంవత్సరాలు గడువు పూర్తయ్యాక నెలరోజుల సెలవు పైన స్వగ్రామానికి రావడానికి 10 ఫిబ్రవరి 2025 టికెట్ బుక్ చేసుకుని ఏర్పాట్లు చేసుకున్నాడు. ఫ్రెండ్ తో కలిసి లగేజీతో దుబాయ్ ఎయిర్ పోర్ట్ కి వచ్చి బోర్డింగ్ పాస్ వద్ద తనిఖీ పూర్తయిన అనంతరం పాస్పోర్ట్ స్కాన్ చేయగా నీ పేరున బ్యాంకు లోన్ పెండింగ్ కేసు ఉన్నదని ఇండియా వెళ్లడానికి వీలులేదని ఫోను, పాస్పోర్టు తీసుకుని రెండు రోజులపాటు జైల్లో ఉంచారని బాధితుడు తెలిపాడు. మరుసటి రోజు జబల్ అలీ పోలీస్ స్టేషన్ కు అధికారులు తీసుకువెళ్లారు. రెండు నెలలపాటు పోలీస్ స్టేషన్కు వెళ్లిన అధికారులు ఎలాంటి సమాచారం తెలుపకపోవటంతో స్వదేశానికి రావడానికి ప్రయత్నాలు చేస్తూనే తిరిగి పనిచేసే కంపెనీకి వెళ్లి పనిచేస్తున్నాడు కంపెనీ యజమాన్యానికి జరిగిన సంఘటన గురించి సమాచారం తెలిపిన వారు



ఎలాంటి సపోర్ట్ చేయలేదని వాపోయాడు. గత రెండు నెల ల క్రితం పోలీస్ స్టేషన్లో నమోదైన కేసు నెంబర్తో కోర్టుకు వెళ్లగా 9900 ధరమ్స్ లోన్ ఉన్నదని చెల్లించాలని కోర్టు తెలిపిందన్నాడు 9900 వందల ధరమ్స్ తో పాటు నెలరోజుల జైలు శిక్ష ఖరారు చేసిందని తెలిపాడు. ఏలాంటి లోనూ తీసుకోలేదని గత ఐదు నెలలుగా కోర్టు, పోలీస్ స్టేషన్, పనిచేసే కంపెనీ చుట్టూ తిరిగినా ఎవరు పట్టించుకోవట్లేదని ఐదు నెలలుగా పని లేకపోవడంతో తిండికి సైతం ఇబ్బందులు పడుతున్నానని మల్లేష్ వాపోయాడు అంత సొమ్ము కట్టే పరిస్థితి తన కుటుంబానికి లేదని ప్రభుత్వం ఆదుకుని ఇండియాకు రప్పించాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

#### ఇండియాకు తీసుకురాకుంటే ఆత్మహత్య శరణ్యం : మల్లేష్ కుటుంబ సభ్యులు

దుబాయిలో బ్యాంకు లోన్ మోసం ఉచ్చులో చిక్కుకున్న మల్లేష్ ను రక్షించి ఇండియాకు రప్పించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మల్లేష్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పనిచేస్తేనే కుటుంబం గడిచే పరిస్థితి మాదని ఐదు నెలలుగా మల్లేష్ కు పని లేకపోవడం డబ్బులు పంపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం స్పందించి మల్లేష్ ను ఇండియాకు తీసుకురావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# ఉద్యమ కళాకారులకు అన్ని రంగాల్లో నిరాశే

### కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో తమ కళా ప్రదర్శన తో పాటు పాటలు పాడుతూ నాట్యాలు చేస్తూ ప్రజలను, ఉద్యోగులను ,మహిళలను విద్యార్థులను, రైతులు , ఉత్సాహపరిచిన కళాకారులకు కొందరికి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థికంగా గాని ఉద్యోగ పరంగా గాని సహాయం లభించకపోవడంతో కుటుంబం భారంగా మారిందని నిస్సహాయ స్థితిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను గుర్తించి ఉద్యోగం గానీ లేదా, ఆర్థిక సహాయంగానీ, లేదా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గాని ఏదైనా ఒకటి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం చేయాలని పలువురు కళాకారులు కోరుతున్నారుజగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో వేదికల పైన ధూంధాం కార్యక్రమాలలో పాటలు పాడి, ఆటలాడి తన వంతు పాత్ర పోషించడం జరిగింది. గత ప్రభు త్వంలో కళాకారునిగా సాంస్కృతి సారధి ఉద్యోగం రాకపోగా, ఈ ప్రభుత్వంలో అర్హత కలిగి ఉండి కూడా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో సొంత ఇంటి కల నెరవేరక పోయింది. కావున ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో తనకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నాడు.



# ధర్మపురి వార్త



## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా చీపిరిశెట్టి రాజేష్


ధర్మపురి, ప్రభాతవార్త



మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గానికి ఆదివారం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా చీపిరిశెట్టి రాజేష్ గెలుపొందాడు. మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడి కోసం చీపిరిశెట్టి రాజేష్, లశెట్టి మహేష్, బండారు లక్ష్మణ్ లు పోటీ చేయగా రాజేష్ 51 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా బండి మహేష్ గెలుపొందగా, ఉపాధ్యక్షులుగా చల్ల రవి, ముత్తినేని లక్ష్మణ్ లు విజయం సాధించారు. కోశాధికారిగా బుక మహేష్ ను నియమించారు. ఎన్నికల అధికారిగా చెరుకు రాజన్న వ్యవహరించగా, నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మున్నూరు కాపు సంఘం సభ్యులు సన్మానించారు.

## రాజారంలో ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలం రాజారాం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ లోని అపెక్స్ ఆసుపత్రి, ఆద్య పిల్లల ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వందలాదిమందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రుల వైద్యులు అఖిల్, ప్రశాంత్, కృష్ణ, ఆంద్రూసన్ లు వైద్య సేవలు అందించి సుమారు 100 మందికి ఈసీజీ పరీక్షలు, 200 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు. రాజారం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు ఎదులాపురం మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరంలో స్థానిక నాయకులు సొల్ల నరేష్, రంగు అశోక్, గునిశెట్టి కాశినాథం, ఆర్ఎంపి వైద్యులు పుప్పాల భాస్కర్, గట్ల రాకేష్ లు పాల్గొన్నారు.

## మాజి వైస్ ఎంపీపీ తల్లిని పరామర్శించిన మాజి మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల మాజి వైస్ ఎంపీపీ ఆవుల సత్యం తల్లి కొమురమ్మ అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదివారం వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోస్కుల జలంధర్, ఓరగంటి అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



తెలంగాణ జీవన విధానం, సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం కరీంనగర్ కోతిరాంపూర్ లోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి జిల్లా కలెక్టర్ బోనాలు సంబంధించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్ చేతుల మీదుగా పూజా జరిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో బోనాలు ఆత్మ గౌరవానికి, ఐక్యతకు, సమిష్టికి, ఘనమైన చరిత్రకు నిదర్శన మని అన్నారు. ప్రతి ఇంటి లోనూ బోనాల సంబరాలు ఘనంగా జరుపు కుంటారన్నారు. తెలం గాణ జీవన విధానం ఎంతగానో ఆకట్టు కుం టుందని తెలిపారు. జిల్లా ప్రజలందరి పైనా అమ్మ వారి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకు న్నట్లు తెలిపారు.



ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకున్నానని అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షి ంచారు. బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామమని పేర్కొన్నారు.

# పెద్దపల్లి నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి కృషి

- ⦿ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
- ⦿ కోటి రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం లోని రాంపల్లి, మారేడుగొండ, గుర్రాంపల్లి గ్రామాల్లో కోటి రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేసి, వాటి నిర్మాణాలకు ముగ్గు పోసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. పెద్దపల్లి మండలంలోని రాంపల్లి, మారేడుగొండ మరియు గుర్రాంపల్లి గ్రామాల్లో కోటి రూపాయల నిధులు వెచ్చించి నూతన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అలాగే కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉంటూ పెట్టుబడి సాయం కిందా రైతు భరోసా అందించడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని రకాలుగా అన్యాయం చేసిందని విమర్శించారు. గత పది సంవత్సరాలలో అప్పుడున్న బిఆర్ఎస్ సర్కార్ పేదలు నివసించడానికి ఒక్క ఇళ్లు కూడా మంజూరు చేయలేదని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నేడు వాటి నిర్మాణాలకు ముగ్గులు పోసుకోవడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు రామూర్తి, నుగుల్లా మల్లయ్య, నర్సింహా రెడ్డి, కలవనా మహేందర్, అర్కా సంతోష్, పెగడ రమేష్, కనపర్తి సంపత్ రావు, ప్రభాకర్ రావు, సుధాకర్ రెడ్డి, రాజ్‌కుమార్, రమేష్, శంకర్, తిరుపతి రావు తదితరులున్నారు.

## బోనాల పండుగలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో వంజరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి భక్తులకు వంజరి కుల బాంధవులకు జగిత్యాల పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో కాలేరు నాగేంద్ర అసిమ్ సావన్ మాజీ కౌన్సిలర్స్ గాజుల రాజేందర్ రమేష్ రావు పుప్పాల అశోక్ మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు...



## మహిళా శిశు సంక్షేమ శాఖలో వేధింపులు

### ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన బాధిత మహిళ ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో బాలల సంరక్షణ శాఖ అధికారిగా పనిచేస్తున్న అధికారి మహిళా ఉద్యోగులను వేధిస్తున్నంతో సదరు మహిళలు మహిళా కమిషన్కు ఫిర్యాదు చేశారు. దీంతో మహిళా కమిషన్ ఆఫీస్ నుండి జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అను మహిళా ఉద్యోగులను వేధిస్తున్న విషయమై విచారించాలని లేక రావడంతో అదనపు కలెక్టర్ బిఎస్ లతాను విచారణ అధికారిగా నియమించినట్లు తెలిసింది. అలాగే హౌ టు రీచ్ వర్కర్ గా పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగిని గత నాలుగు సంవత్సరాలుగా బాలల సంరక్షణ రక్షణ శాఖ అధికారిగా పనిచేస్తున్న వ్యక్తి గత నాలుగు సంవత్సరాలుగా వేధిస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా తన పని చేసిన టి ఏ డబ్బులు ఇవ్వడం లేదని వేరే ప్రాంతాలలో ఇస్తున్నారని నాకు వచ్చే ఐదు వేల రూపాయలు ఇవ్వాలని ఎన్నిసార్లు తెలిపిన ఇవ్వడం లేదని నన్ను మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్నారు అని పేర్కొంది.

# ప్రాణాలతో ప్రహసనమా?

- ⦿ శిథిలవస్థలో లెవెల్ బ్రిడ్జి
- ⦿ ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి
- ⦿అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన
- ⦿కలెక్టర్ స్పందించాలంటూ విజ్ఞప్తి

ప్రభాతవార్త, కొనరావుపేట:



కొనరావుపేట మండల కేంద్రం నుండి సిరిసిల్లకు వెళ్లే ప్రధాన రహదారి ప్రజలకు నిత్యం ప్రమాద గంటికలను గుర్తు చేస్తోంది. మండల శివారులో ఉన్న లో లెవెల్ బ్రిడ్జి పూర్తిగా శీతలవస్థలోకి చేరిపోయింది. మలకాపేట రిజర్వాయర్ నుంచి వదిలే మిగులు నీళ్ల ప్రతిరోజూ బ్రిడ్జిపై ప్రవహించడంతో వాహనదారులు ప్రాణాలను పణంగా పెట్టి దానిపై ప్రయాణిస్తున్నారు. గ్రామస్థులు పలు మార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ... స్పందన మాత్రం లేదు. ఇటీవల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి ఈ విషయాన్ని తెలియజేయగా, ఆయన అధికారులను ఆదేశించారు. అయితే వారు రెండు మార్లు వచ్చి కేవలం “తిలకించగానే” తిరిగి వెళ్లిపోయారు. ఫలితంగా ఇప్పటికీ బ్రిడ్జిపై ఎలాంటి మరమ్మత్తు పనులు చేపట్టలేదు. ఇంతవరకు పెద్ద ప్రమాదం జరగకపోవడం శుభం గానే భావించాల్సిన పరిస్థితి. కానీ వర్షాకాలం నేపథ్యంలో నీటి ప్రవాహం పెరుగుతుండటంతో, ఈ మార్గం ప్రమాదపు గుంతగా మారిపోయింది. ప్రమాదం జరిగితే తప్ప అధికారులకు బాధ్యత గుర్తు వచ్చేలా లేదు అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఏసిపి మాధవి కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



ఇటీవల అనారోగ్యంతో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి భర్త జీదుల మహేష్ బాబు మృతి చెందడంతో ఆదివారం ఏసిపి మాధవిని, వారి కుటుంబాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. మహేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో శ్రీ ఆది మల్లికార్జున స్వామి దేవాలయంలో పెద్దపట్నం, కల్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు.

